




# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY





పాఠకులకు, పాత్రికేయులకు, మార్కెటింగ్ సిబ్బందికి, రిపోర్టర్ సోదరులకు, మిత్రులకు, బంధువులకు, శ్రేయోభిలాషులకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు

గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు


విశ్వంవాయిస్ తెలుగు దినపత్రిక



SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 139 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | బుధవారం | 29 జనవరి 2025 | పేజీలు : 12 | వెల : 2/-


### కేజ్రీవాల్ కి చంద్రబాబు రిటర్న్ గిఫ్ట్



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** టీడీపీ అధినేత ఏపీ సీఎం చంద్రబాబు ఢిల్లీ మాజీ సీఎం ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ కి ఘనమైన రిటర్న్ గిఫ్ట్ ఇవ్వబోతున్నారా అంటే ఈ ప్రశ్నకు జవాబు అవును అని వస్తోంది. ఢిల్లీ శాసనసభకు ఫిబ్రవరి 5న ఎన్నికలు జరగబోతున్నాయి. ఈసారి ఎన్నికలు కేజ్రీవాల్ కి చావో రేవో అన్నట్లుగా ఉన్నాయి. ఈసారి కనుక ఓటమి పాలు అయితే కేజ్రీవాల్ బిగ్ ట్రబుల్స్ లోకి వెళ్ళిపోతారని అంటున్నారు. ఇప్పటికే ఆయన మీద లిక్కర్ స్కాం కేసు ఉంది. కొన్నాళ్ళ పాటు జైలులో ఉండి వచ్చారు. దాంతో ఈసారి ఎలాగైనా గెలిచి తీరాలని ఆయన చూస్తున్నారు. ఈసారి కనుక ఓటమి పాలు మిగతా 2

### డీప్ సీక్ దెబ్బకు రూ.51 లక్షల కోట్లు ఆవిరి..



**వాషింగ్టన్ :** చైనాకు చెందిన డీప్ సీక్ స్టార్టప్ సంస్థ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లో సంచలనం సృష్టిస్తోన్న సంగతి తెలిసిందే. ప్రధానంగా... అతి తక్కువ ఖర్చుతో అధునాతన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మోడల్ ను ఆవిష్కరించి ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో ప్రముఖ టెక్ సంస్థ ఎన్విడియాకు బిగ్ షాక్ తగిలింది. అవును... డీప్ సీక్ సంస్థ ఇటీవల ఆర్1 పేరిట ఏఐ మోడల్ ను ఆవిష్కరించిన సంగతి తెలిసిందే. మిగిలినవాటిలా కాకుండా ఇది పూర్తిగా ఉచితం కావడంతో ఇది ఒక్కసారిగా టాక్ ఆఫ్ ది వరల్డ్ అయిపోయింది. ఈ ఏడాది ఆరంభం నుంచి దీనికి మిగతా 2

#### రికార్డులు తిరగరాస్తున్న

## కుంభమేళా భక్తులు

**ఇవాళ్టికి 15 కోట్లు, రేపు 10 కోట్లు ?**




**ప్రయాగ్‌రాజ్ :** ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్‌లో జరుగుతున్న కుంభమేళా రికార్డులు తిరగరాసేస్తోంది. ఇప్పటికే పలు రికార్డులు నమోదు చేసిన కుంభమేళాను ఇవాళ్టి వరకూ 15 కోట్ల మందికి పైగా భక్తులు దర్శించుకుని పుణ్యస్నానాలు ఆచరించారని అధికారులు వెల్లడించారు. అలాగే రేపు మౌని అమావాస్య పర్వదినం కావడంతో మరో 10 కోట్ల మంది భక్తులు పుణ్యస్నానాలు చేసే అవకాశం ఉందని అంచనా మిగతా 2

#### ఢిల్లీలోకి విషపు

## యమునా నీరు

**హర్యానాపై ఈసీకి అతిషి ఫిర్యాదు..!**



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయాలు రోజుకో మలుపు తిరుగుతున్నాయి. నిన్న మొన్నటి వరకూ మధ్యతరగతి ఓటర్లే లక్ష్యంగా హామీలు గుప్పించి జనంలోకి వెళ్లి రాజకీయాలు చేసుకున్న అధికార ఆప్, విపక్ష బీజేపీ ఇప్పుడు మరో కీలక అంశంపై ఫోకస్ పెట్టాయి. ఢిల్లీలోకి పొరుగున్న బీజేపీ పాలిత రాష్ట్ర హర్యానా మిగతా 2

#### మరి కొద్ది గంటల్లో

## ఇస్రో 100వ మిషన్



**శ్రీహరికోట :** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) అంతరిక్ష ప్రయోగాల్లో సెంచరీ కొట్టేందుకు సిద్ధమైంది. ఇస్రో ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న 100వ శాటిలైట్ ను మరికొద్ది గంటల్లో ప్రయోగించనుంది. ఇస్రో ఛైర్మన్ గా వి. నారాయణన్ పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రయోగిస్తున్న ఉపగ్రహం ఇదే కావడం విశేషం. ఈ జీఎస్‌వీఎల్ మిషన్ ను ఇస్రో.. బుధవారం ఉదయం 6 గంటల 23 నిమిషాలకు శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష పరిశోధన కేంద్రం నుంచి నింగిలోకి ప్రయోగించనుంది. ఇస్రో దేశీయంగా అభివృద్ధి చేసిన జీఎస్‌వీఎల్-ఎఫ్15 రాకెట్ ద్వారా ఎన్‌వీఎస్-02 ఉపగ్రహాన్ని మిగతా 2

#### వెయ్యికిపైగా

## పదవుల భర్తీ

**కూటమిలో నామినేటెడ్ జాతర**



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** రాష్ట్రంలో ఖాళీగా ఉన్న నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారు. ఇప్పటికే రెండు విడతలుగా నామినే టెడ్ పదవులను కేటాయించిన ప్రభుత్వం ఈ సారి భారీ స్థాయిలో నియామకాలు చేపట్టాలని నిర్ణయించింది. ఒకేసారి వెయ్యికి పైగా పదవులను భర్తీ చేయాలని భావిస్తోంది. దీంతో మరికొద్ది రోజుల్లో నియామకాలు పూర్తి కానున్నాయి. ఏపీలో సంక్రాంతి పండగ తర్వాత గ్రామ దేవతల జాతరలు జరుగుతుంటాయి. అయితే మిగతా 2

## ఏపీ డిప్యూటీ సీఎంపై

# ఆగని రచ్చ!




**సీనియర్లు వర్సెస్ జూనియర్లు!**

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** తెలుగుదేశం ప్రభుత్వం అనగానే కనిపించే మంత్రుల జాబితా పెద్దది. వారంతా దశాబ్దాలుగా జనాలకు పరిచయం అయిన వారే. ఇపుడు మాత్రం దాదాపుగా ఎనభై శాతం కొత్తవారితోనే నింపేశారు. దీంతో సీనియర్లకు అవకాశాలు ఒక్కసారిగా లేకుండా పోయాయి. నిజానికి చాలామంది సీనియర్లకు ఈ సారి చివరి చాన్స్ గా భావించిన నేపథ్యం ఉంది. తాము ఈసారి మంత్రులుగా అధికారంలో ఉంటూ తమ వారసులను వచ్చే ఎన్నికలకు తయారు చేసి సంతృప్తిగా రాజకీయ జీవితం ముగిద్దామని అనుకున్నారు. కానీ జరిగింది వేరుగా ఉండడంతో సీనియర్లు ఎవరూ నోరెత్తలేని పరిస్థితి ఉందని అంటున్నారు. ఈ నేపథ్యంలో చాలా మంది సీనియర్ల నుంచి మెల్లగా అసంతృప్తి అప్పుడప్పుడు వస్తోంది. ఆ మధ్యన కాకినాడ పోర్టు విషయంలో బీసీలకు అన్యాయం జరిగిందంటూ మాజీ ఆర్థిక మంత్రి యనమల రామక్రిష్ణుడు బహిరంగ లేఖ రాసి అలా తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. టీడీపీ ప్రభుత్వం అంటే ఆయనే ఆర్థిక మంత్రి అన్న ముద్ర ఉంది. ఈసారి ఆయనకు ఎమ్మెల్సీగా ఉన్నా మిగతా 2

*టీడీపీ అంటేనే నాలుగు దశాబ్దాలు నిండిన పార్టీగా ఉంది. ఆ పార్టీలో ఈ రోజున ఉన్న మెజారిటీ ప్రముఖ నాయకుల సగటు వయసు ఆరు దశాబ్దాలు పై దాటి ఉంటుంది. పాతికేళ్ళ వయసులో రాజకీయాల్లోకి వచ్చిన వారంతా అన్న ఎన్టీఆర్ ప్రభంజనంలో ఎమ్మెల్యేలుగా మంత్రులుగా అయి పోయారు. అలా నాటి నుంచి నేటి వరకూ వారు పార్టీలో ప్రభుత్వంలో కీలకమైన పాత్ర పోషిస్తూ వస్తున్నారు సీనియర్ నేతలు పెద్దగా లేని ప్రభుత్వం 2024లోనే ఏర్పాటు అయింది. టీడీపీ చరిత్రలో ఇది ఒక విశేషంగా చెప్పాల్సి ఉంది.*

## ఏపీపై మోదీ స్పెషల్ ఫోకస్




**సంతుష్టీకరణ: తాయిలాలు సిద్ధం?**

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఇంకొద్ది రోజుల్లో వార్షిక బడ్జెట్.. పార్లమెంట్ ముందుకు రానుంది. ఫిబ్రవరి 1వ తేదీన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ బడ్జెట్ ప్రతిపాదనలను లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు. ప్రస్తుతం బడ్జెట్ ప్రతిపాదనల రూపకల్పనపై కసరత్తు తుది దశకు చేరుకుంది. ఈ ప్రతిపాదనలన్నీ కూడా దాదాపుగా కొలిక్కివచ్చినట్టే. పన్నుల విషయంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తోన్న విధానాలపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఎదురవుతోందనేది బహిరంగ రహస్యమే. దేశంలో ట్యాక్స్ టెర్రరిజం కొనసా గుతోందని, నానా రకాలుగా ట్యాక్సులను వసూలు చేస్తోన్నారంటూ మొన్నటికి మొన్న ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సైతం ఆరోపణలు గుప్పించారు. సంవత్సరానికి 10 లక్షల మిగతా 2

## సూపర్ సిక్స్ - సూపర్ ఫ్లాప్

**బాబు ప్రజెంటేషన్‌పై విపక్షాల మండిపాటు!**



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో తాజాగా చంద్రబాబు చేసిన వ్యాఖ్య లపై తీవ్ర చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగాప్రజలు అర్థం చేసుకోవాలి. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గత ప్రభుత్వం ఛిన్నాభిన్నం చేసింది.. హామీల అమలుకు ఆలస్యం అవుతుందన్నట్లుగా చంద్రబాబు స్పందించారు! దీంతో.. విపక్షాలు తీవ్రస్థాయిలో మండిపడుతున్నాయి. ఈ సమయంలో వైఎస్ షర్మిళ స్పందించారు. అవును... ఏపీలో సూపర్ సిక్స్ హామీలు అమలుచేయడం మిగతా 2

#### టీడీపీతో తులసిబాబుకు

## సంబంధం లేదు

**ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు**



**విశాఖపట్నం, విశ్వంవాయిస్ న్యూస్ :** డిప్యూటీ స్పీకర్ రఘురామ క్రిష్ణంరాజుపై కస్టోడియల్ టార్చర్ కేసులో నిందితుడు, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అనుచరుడు కామేపల్లి తులసిబాబుతో తెలుగుదేశం పార్టీకి ఎటువంటి సంబంధం లేదని ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ప్రస్తుతం మిగతా 2

#### కోనసీమ జిల్లాలోల కొబ్బరి ఆధారిత పరిశ్రమల స్థాపనకు

## ముందుకు రావాలి

**జిల్లా కలెక్టర్ అర్ మహేష్ కుమార్**



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో జిల్లా పరిశ్రమల కేంద్రం రాయితీతో కోనసీమ జిల్లాలో కొబ్బరి ఆధారిత పరిశ్ర మలు స్థాపనకు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను కోరారు. మంగళవారం మండల పరిధిలోని నేదునూరు గ్రామంలో కృషివల కొబ్బరి రైతుల ఉత్పత్తి దారుల కంపెనీని ఆయన సందర్శించి తయారయ్యే ఉత్పత్తులను గూర్చి నిర్వాహ కులు కంపెనీ కి సంబంధించిన కార్యనిర్వహణాధికారి గోపాలకృష్ణ ను అడిగి తెలుసుకున్నారు పరిశ్రమలో ఐదు కేజీలు క్వాయర్ బ్రిక్స్ తయారీ, ఫైబర్ సేకరణ, వర్మీ కంపోస్ట్ తయారీ, హైటెక్ నర్సరీ యూనిట్ల ను ఆయన పరిశీలించారు. కొబ్బరికాయ వలుపు దగ్గర నుండి డొక్కల నుండి పీచు పొట్టు తయారీ విధివిధా నాలను ఆయన సంపూ ర్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులకు జైక పరిశ్రమ నుండి రావలసిన నిధులను ఇప్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ యొక్క యూనిట్ను రైతు ఉత్పత్తిదారుల సంఘాలు సమిష్టిగా మరింత పురోగ మించే విధంగా ఉన్నత స్థాయికి తీసుకుని వెళ్లాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. జిల్లా పరిశ్రమల కేంద్రంలో అమలు చేయబడు తున్న స్ఫూర్తి పథకం ద్వారా సుమారు 5 కోట్ల అంచనా వ్యయంతో ఈ కొబ్బరి ముడిసరుకుతో తయారవుతున్న ఉత్పత్తుల మిగతా 2

# ఎడిటర్ వాయిస్

## సందేశాలు..సందేహాలు

రాష్ట్రపతి భారత రాజ్యాంగ పరిరక్షకులు. ఈ విషయాన్ని రాజ్యాంగమే చెబుతుంది. రాజ్యాంగం అమల్లోకొచ్చిన గణతంత్ర దినోత్సవం సందర్భంగా దేశ ప్రథమ పౌరులు, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతినుద్దేశించి ఇచ్చిన సందేశంలోని కొన్ని అంశాలు రాజ్యాంగ పరిరక్షణ విధ్యుక్త ధర్మం నుంచి పక్కకు మళ్లిన భావన కలిగిస్తాయి. గణతంత్ర రాజ్యానికి 75 ఏళ్లు పూర్తయిన వేళ ఈ పరిస్థితి ఎదురుకావడం ఆందోళన కలిగిస్తుంది. కేంద్ర ప్రభుత్వ కేబినెట్ ఏమి రాసిస్తే అది రాష్ట్రపతి చదవడం మామూలే. అయితే ఆ ప్రసంగం రాజ్యాంగానికి లోబడి ఉండేటట్లు విచక్షణతో వ్యవహరించడం రాష్ట్రపతి బాధ్యత. 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' కోసం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అత్యుత్సాహపడుతోంది. జమిలి ఎన్నికలు రాజ్యాంగ విరుద్ధమని, సమాఖ్య వ్యవస్థకు గొడ్డలిపెట్టని, రాష్ట్రాల హక్కులకు విఘాతమని ప్రజాస్వామ్యవాదులు, రాజ్యాంగ ప్రేమికులు, ప్రతిపక్షాలు నెత్తీనోరు బాదుకుంటున్న పరిస్థితి. అయినా మోడీ సర్కారు ముందుకేనంది. మాజీ రాష్ట్రపతి రామనాథ్ కోవింద్ నేతృత్వంలో కమిటీ వేసి, తన ఎజెండాకనుగుణంగా నివేదిక తెప్పించుకొని, కేబినెట్‌లో గ్రీన్‌సిగల్ ఇచ్చి, ఆపై లోక్‌సభలో బిల్లు ప్రవేశపెట్టింది. విపక్షాల అభ్యంతరాలు, నిరసనలతో బిల్లును విస్తృత చర్చల కోసం జాయింట్ పార్లమెంటరీ కమిటీ(జెపిసి)కి పంపింది.

జెపిసి చర్చల్లో ఉన్న జమిలి అంశాన్ని రాష్ట్రపతి తన రిపబ్లిక్‌డే సందేశంలో గొప్పగా పేర్కొనడమే కాకుండా మద్దతుగా మాట్లాడటం విచిత్రం. ప్రజాస్వామ్యానికి దేవాలయం లాంటిది పార్లమెంట్. పార్లమెంట్ ఉభయ సభలను సమావేశపర్చేది రాష్ట్రపతే. అక్కడ పెండింగ్‌లో ఉన్న బిల్లుకు ఉద్దేశం ఆపాదించడం రాజ్యాంగం రీత్యా చూసినా ధర్మం కాదు. జమిలి సుపరిపాలన విధానాల్లో అనిశ్చితిని తగ్గిస్తుంది, వనరులు పక్కదారి పట్టకుండా రక్షించడానికి వీలుకల్పిస్తుంది, ప్రభుత్వంపై ఆర్థిక భారాలు తగ్గించడానికి దోహదపడుతుంది అని ముర్ము ఆకాశానికెత్తారు. రాజ్యాంగం నిర్దేశించిన సమాఖ్య వ్యవస్థకు హాని తలపెట్టే, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే జమిలి ప్రమాదాన్ని రాష్ట్రపతి విస్మరించడం ఆందోళనకరం. నిజానికి పార్లమెంట్ ఉభయసభల్లో ఇప్పుడు 'జమిలి' బిల్లు ఆమోదం పొందడం అసాధ్యం. రాజ్యాంగ సవరణలు చేయాలి. రెండు సభల్లో మూడింట రెండు వంతుల మెజార్టీ కావాలి. దేశంలోని సగానికి పైగా రాష్ట్రాలు అంగీకరించాలి. బిల్లు అసాధ్యమని తెలిసినా సరే, జమిలిపై చర్చకు, ఆర్‌ఎస్‌ఎస్ నిర్దేశిత ఎజెండాకు కట్టుబడి ఉన్నామని గట్టి సంకేతాలివ్వడానికి మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. రాష్ట్రంలో రాజ్యాంగ పరిరక్షకులు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ టిడిపి కూటమి ప్రభుత్వం రాసిచ్చిన స్క్రిప్టును రిపబ్లిక్ డే సందేశంగా విపులీకరించారు. 'స్వర్ణాంధ్ర-విజన్ 2047' డాక్యుమెంట్‌ను పునశ్చరణ కావించి రాష్ట్రాన్ని 'సంస్కరణ'ల బాట పట్టిస్తామని స్పష్టీకరించారు. గత రిపబ్లిక్‌డే సందేశంలో అప్పటి వైసిపి ప్రభుత్వాన్ని తన ప్రభుత్వంగా సంబోధించి భేష్ అన్న గవర్నరే, ఈసారి గత ఐదేళ్ల పాలనంతా విధ్వంసమని వల్లించారు. ఇక్కడ అర్థమయ్యేదేంటంటే ప్రభుత్వం రూపొందించిన మేటర్‌ను గవర్నర్లు ఒప్పజెపుతారని. మొన్నటి ఎన్నికల్లో కూటమిని గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయబోమన్న గవర్నర్ హామీ ప్రస్తుతానికైతే ప్రజల్లో ఆశలు రేపుతుంది. పథకాలు, వాగ్దానాలు కార్యరూపం దాల్చాకనే చిత్తశుద్ధి వెల్లడవుతుంది. ఈమారు ఆంధ్రప్రదేశ్‌కు ఆనందం కలిగించే విషయం ఢిల్లీలో గణతంత్ర పరేడ్‌లో ఏటికొప్పాక బొమ్మల కొలువు. మన సాంస్కృతిక ప్రతీకగా నిలిచింది. శకటాల ప్రదర్శనలో ఆకర్షణ అయింది. ఎ.పి. శకటం కొన్నేళ్లుగా తిరస్కరణకు గురవుతుండగా ఈ తడవ అనుమతి లభించడం గమనార్హం. రిపబ్లిక్‌డే వేదికల మీది నుంచి దేశాధినేతగా వ్యవహరించే రాష్ట్రపతి, రాష్ట్రంలో గవర్నర్ ఇచ్చే సందేశాలు ఆ యా ప్రభుత్వాల నడకను ప్రజలకు వెల్లడిస్తాయి. సందేశాలు వాస్తవికత సంతరించుకోవాలి. రాజ్యాంగానికి లోబడి ఉండాలి.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటిపేజీ తరువాయి)

## కేజ్రీవాల్‌కి చంద్రబాబు రిటర్న్ గిఫ్ట్

అయితే కేజ్రీవాల్ బిగ్ ట్రబుల్స్ లోకి వెళ్ళిపోతారని అంటున్నారు. ఇప్పటికే ఆయన మీద లిక్కర్ స్కాం కేసు ఉంది. కొన్నాళ్ళ పాటు జైలులో ఉండి వచ్చారు. దాంతో ఈసారి ఎలాగైనా గెలిచి తీరాలని ఆయన చూస్తున్నారు. గెలిస్తే కనుక కేజ్రీవాల్ కి తిరుగులేదు, ఇండియా కూటమిలో అతి ముఖ్య పాత్రధారి అవుతారు. అంతే కాదు కేంద్రంలో నరేంద్ర మోడీకి మరింత గట్టి రాజకీయ ప్రత్యర్థిగా మారి రాజకీయ సమరం సాగిస్తారు. ఆయన మీద ఉన్న లిక్కర్ స్కాం కేసుల విషయంలో పోరాడేందుకు మరింత ఆత్మ స్థైర్యం వస్తుంది. అందుకోసమే చమటోడ్చి మరీ కేజ్రీవాల్ ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. ఇక బీజేపీ అయితే మొత్తానికి మొత్తం కేంద్ర మంత్రులను ముఖ్యమంత్రులను పార్టీ సీనియర్ లీడర్లను దించి ప్రచారం హోరాహోరీగా చేస్తోంది. ఇపుడు చూస్తే ఎన్డీయే మిత్రులను కూడా ఢిల్లీ ఎన్నికల ప్రచారం కోసం వాడుకోబోతోంది. అలా టీడీపీ అధినేత చంద్రబాబుకు కూడా బీజేపీ నుంచి ఆహ్వానం వచ్చింది. ఆయన ఫిబ్రవరి 1వ తేదీన ఢిల్లీలో బీజేపీ అభ్యర్థుల తరఫున ప్రచారం చేస్తారు. ఢిల్లీలో తెలుగువారు ఎక్కువగా ఉన్న చోట చంద్రబాబు ప్రత్యేకించి ప్రచారం చేస్తారు అని అంటున్నారు. ఆయన ఎన్డీయేకు మద్దతుగా కేజ్రీవాల్ కి వ్యతిరేకంగా ఈ ప్రచారం చేస్తున్నారు. ఇక ఈ నెల 8న విశాఖలో జరిగిన సభలో అయితే ఢిల్లీలో బీజేపీ గెలిచి తీరుతుందని కూడా చంద్రబాబు ముందే జోస్యం చెప్పారు. ఆయన బీజేపీకు ఫుల్ సపోర్ట్ చేస్తూ ఆ విధంగా కేజ్రీవాల్ కి ఎదురు నిలుస్తున్నారు అన్న మాట. మరి బాబు కేజ్రీవాల్ కి రిటర్న్ గిఫ్ట్ ఇవ్వడమేంట్ అన్నది కనుక చూస్తే బాబుకు గతంలో కేజ్రీవాల్ మంచి స్నేహితుడుగా ఉన్నారు. 2018లో ఎన్డీయే నుంచి బాబు విడిపోయినపుడు నాటి ప్రతిపక్షాలతో చెట్టాపట్టాల్ వేశారు. ఇక కేజ్రీవాల్ ని ఆయన 2019 ఎన్నికల ప్రచారం కోసం కూడా ఉపయోగించుకున్నారు. అలా అప్పటికి ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఉన్న కేజ్రీవాల్ బబు కోసం ప్రత్యేకంగా విశాఖ వచ్చి మరీ భారీ బహిరంగ సభలో పాల్గొని బాబు విజనరీ అని పొగిడారు. ఆయనను గెలిపించాలని కూడా పిలుపు ఇచ్చారు. మరి బాబు కోసం కేజ్రీవాల్ ఒకనాడు ప్రచారం చేసిపెడితే ఇపుడు బీజేపీ కోసం బాబు కేజ్రీవాల్ కి ఎదురు వెళ్తున్నారు అని అంటున్నారు. ఆ విధంగా ఒకనాటి తన స్నేహితుడికి రిటర్న్ గిఫ్ట్ ఇస్తున్నారు అని అంటున్నారు. మరి బాబు ఎన్నికల ప్రచారంలో కేజ్రీవాల్ మీద ఏ రకమైన విమర్శలు చేస్తారు దాని మీద కేజ్రీవాల్ కౌంటర్లు ఎలా ఉంటాయో కొద్ది రోజులు ఆగితే తెలుస్తుంది అని అంటున్నారు.

## డీప్ సీక్ దెబ్బకు రూ.51 లక్షల కోట్లు ఆవిరి..

యూజర్ల నుంచి భారీ ఆదరణ లభిస్తోంది. ఇదే సమయంలో అమెరికా టెక్ ఇండస్ట్రీపైనా పెను ప్రభావం చూపిస్తోంది. డీప్ సీక్ దెబ్బకు ప్రధానంగా ఎన్విడియా భారీ నష్టాన్ని చవిచూసింది. ఎన్విడియాతో పోలిస్తే తాము చాలా తక్కువ అడ్వాన్స్ కలిగిన చిప్స్ తోనే ఏఐ మోడల్స్ ని రూపొందించామని చెప్పడంతో మార్కెట్ లో లెక్కలు ఒక్కసారిగా మారిపోయాయి. దీంతో.. అమెరికా కాలమానం ప్రకారం సోమవారం నాటి మార్కెట్ లో సుమారు 17శాతం షేర్లు కుంగిపోయాయి. ఫలితంగా... ఎన్విడియా మార్కెట్ విలువలో %వి%593 బిలియన్ల సంపద ఆవిరైంది. అంటే... భారత కరెన్సీలో అక్షరాలా రూ. 51 లక్షల కోట్లన్నమాట. ఇదే సమయంలో... అటు మైక్రోసాఫ్ట్, మెటా షేర్లు కూడా నష్టపోయాయి. ఈ సందర్భంగా స్పందిస్తున్న నిపుణులు.. షేర్ మార్కెట్ చరిత్రలోనే ఇది అతిపెద్ద నష్టం అని చెబుతున్నారు. మరోపక్క ఈ వ్యవహారంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్పందించారు. ఈ సందర్భంగా.. డీప్ సీక్ ఏఐ.. మన పరిశ్రమలకు ఓ మేలుకొలుపుగా భావించాలని.. ఈ పరిణామాన్ని మనం సానుకూల దృక్పథంతో చూడాలని.. మనం కూడా తక్కువ ఖర్చుతో కొత్త సాంకేతికతను తీసుకొచ్చేలా ఆలోచించాలని.. గెలవడంపై మరింత దృష్టి పెట్టాలని సూచించారు. కాగా... ఈ ఏఐ ఆర్1 చాట్ బాట్ ను వినియోగించాలనుకునేవారు.. చాట్.డీప్ సిక్.కామ్ వెబ్ సైట్ లోకి వెళ్లి, ఇ-మెయిల్ ఐడీతో లాగిన్ అయితే సరిపోతుంది! వెంటనే డాల్ఫిన్ లోగోతో కూడిన చాట్ పేజీ ఓపెన్ అవుతుంది. ఇంటర్ ఫేస్ పరంగా అచ్చం చాట్ జీపీటీని పోలి ఉండే దీనిలో తెలుగులోనూ చాట్ చేయొచ్చు!

## కుంభమేళా భక్తులు

వేస్తున్నారు. అదే జరిగితే 18 రోజుల్లోనే పాతిక కోట్ల రికార్డు సృష్టించడం ఖాయంగా కనిపిస్తోంది. సంక్రాంతి సందర్భంగా ఈ నెల 13న ప్రారంభమైన కుంభమేళాకు భక్తుల ప్రవాహం కొనసాగుతోంది. దేశవిదేశాలకు చెందిన భక్తులు కుంభమేళాకు వచ్చి పుణ్యస్నానాలు చేస్తున్నారు. వీరి కోసం భారీ ఎత్తున ఏర్పాట్లు చేశారు. అయినా సరిపోవడం లేదు. అయినా భక్తుల రద్దీ మాత్రం తగ్గడం లేదు. ఇవాళ్టికి 15 కోట్ల మందికి పైగా భక్తులు కుంభమేళాకు వచ్చి పుణ్యస్నానాలు చేసినట్లు అధికారులు ప్రకటించారు. ఈ రద్దీ మరింత పెరిగే అవకాశాలున్నట్లు తెలిపారు. సంక్రాంతి సందర్భంగా ఈ నెల 13న ప్రారంభమైన కుంభమేళాకు భక్తుల ప్రవాహం కొనసాగుతోంది. దేశవిదేశాలకు చెందిన భక్తులు కుంభమేళాకు వచ్చి పుణ్యస్నానాలు చేస్తున్నారు. వీరి కోసం భారీ ఎత్తున ఏర్పాట్లు చేశారు. అయినా సరిపోవడం లేదు. అయినా భక్తుల రద్దీ మాత్రం తగ్గడం లేదు. ఇవాళ్టికి 15 కోట్ల మందికి పైగా భక్తులు కుంభమేళాకు వచ్చి పుణ్యస్నానాలు చేసినట్లు అధికారులు ప్రకటించారు. ఈ రద్దీ మరింత పెరిగే అవకాశాలున్నట్లు తెలిపారు.

## యమునా నీరు

విషపు నీటిని వదులుతోందని ఆప్ అధినేత కేజ్రీవాల్ నిన్న ఆరోపించగా.. ఇవాళ సీఎం అతిషి మరో అడుగు వేశారు. హర్యానాలో బీజేపీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే రసాయనాలతో కూడిన యమునా నది నీటిని ఢిల్లీలోకి వదులుతోందని సీఎం అతిషి ఆరోపించారు. యమునా నీటిలో అమ్మోనియా స్థాయి ఆరు రెట్లు ఎక్కువగా ఉందని, మనుషుల శరీరాలకు ఇది అత్యంత ప్రమాదకరమని అతిషి తెలిపారు. ఇలాంటి నీటిని శుద్ధి చేయడం సాధ్యం కాదని, ఢిల్లీ ప్రజలకు ఇవ్వలేమని ఆమె తేల్చిచెప్పేశారు. అలాగని నీటిని ఇవ్వకపోతే వారి జీవితాలు ప్రమాదంలో పడతాయని తెలిపారు. ఈ మేరకు ఈసీ జోక్యం చేసుకోవాలని ఆమె ఓ లేఖలో కోరారు. నిన్న కేజ్రివాల్ ఇదే అంశంపై ఆరోపణలు గుప్పించారు. ఇలాంటి నీటిని ఢిల్లీ ప్రజలు తాగితే చాలా మంది చనిపోతారన్నారు. ఇంతకంటే దారుణం ఉంటుందా అని ప్రశ్నించారు. అందుకే ఢిల్లీలో చాలా చోట్ల నీటి సరఫరా ఆపాల్సిన పరిస్థితి ఎదురవుతోందన్నారు. బీజేపీ సామూహిక మానవ హననానికి ప్రయత్నిస్తోందని, ఆప్ దాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ జరగనివ్వబోదని కేజ్రివాల్ హెచ్చరించారు. అయితే కేజ్రివాల్ వాదనను ఢిల్లీ జల్ బోర్డు సీఈవో శిల్పా షిండే తప్పుబట్టారు. కేజ్రివాల్ వ్యాఖ్యలు జనాన్ని తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని, అంతర్ రాష్ట్ర వివాదాలు తెచ్చేలా ఉన్నాయని విమర్శించారు.

## ఇస్రో 100వ మిషన్

నింగిలోకి పంపనుంది. ఈ మిషన్ సక్సెస్ అయితే భారత నేవిగేషన్ వ్యవస్థ మరింత బలపడనుందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. 50.9 మీటర్ల పొడవున్న జీఎస్‌ఎల్‌వీ-ఎఫ్15 రాకెట్.. జీఎస్‌ఎల్‌వీ-ఎఫ్12 మిషన్‌కు కొనసాగింపుగా ఉంది. ఇక ఎన్‌వీఎస్-02 ఉపగ్రహాన్ని యూఆర్ శాటిలైట్ సెంటర్ అభివృద్ధి చేసింది. దీని బరువు 2,250 కేజీలు ఉంది. నావిక్ అనేది దేశానికి సంబంధించిన నేవిగేషన్ వ్యవస్థ. అమెరికాకు జీపీఎస్ ఎలానో భారత్ కు నావిక్ అలా. ఈ వ్యవస్థ పరిధి భారత భూభాగం నుంచి 1500 కిలోమీటర్లు ఉంటుంది. ఈ వ్యవస్థ వల్ల మనకు కచ్చితమైన సమయం, వేగం.. లాంటివి తెలుస్తాయి.

## పదవుల భర్తీ

ఈ సారి ప్రభుత్వం పదవుల జాతరకు తెరతీస్తోంది. సంక్రాంతిలోగా నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయాలని భావించిన ప్రభుత్వం అది కుదరకపోవడంతో ఇప్పుడు ఫోకస్ పెంచింది. గ్రామ, మండల స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ఖాళీగా ఉన్న అన్ని నామినేటెడ్ పోస్టులను జూన్ నెలాఖరులోగా భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తాజాగా ప్రకటించారు. ఎమ్మెల్యేలు ఎవరికి వారు తమ పరిధిలో ఉన్న నామినేటెడ్ పోస్టుల జాబితాను తక్షణం ప్రభుత్వానికి పంపాలని సూచించారు. కూటమి అధికారంలోకి వచ్చాక రెండు విడతలుగా పదవులను భర్తీ చేశారు. వివిధ కార్పొరేషన్లకు చైర్మన్లు, పాలకవర్గ సభ్యులను నియమించారు. ఇక టీటీడీ పాలకవర్గాన్ని ఏర్పాటు చేశారు. ఇంకా విజయవాడ కనకదుర్గ ఆలయంతోపాటు శ్రీశైలం, శ్రీకాళహస్తి, ద్వారకా తిరుమల, తలుపులమ్మలోవ, సింహాచలం ఆలయాల పాలకవర్గాలను నియమించాల్సివుంది. అదేవిధంగా డీసీసీబీలు, డీసీఎంఎస్ లు, మార్క్ ఫెడ్ వంటి సహకార బ్యాంకులకు పాలకవర్గాలను ఏర్పాటు చేయాల్సివుంది. ఇవి కాకుండా రాష్ట్రస్థాయిలో మరో 30 కార్పొరేషన్లకు పాలకవర్గాలను నియమించాల్సివుంది. ఇలా రాష్ట్రస్థాయిలోనే సుమారుగా 250 వరకు పదవులు ఖాళీగా ఉన్నాయని చెబుతున్నారు. వీటిని భర్తీ చేయడం ద్వారా కూటమిలో నేతలకు రాజకీయ గుర్తింపు ఇవ్వాలని భావిస్తున్నారు. ఇప్పటికే కూటమిలోని మూడు పార్టీలకు పదవుల పంపకంపై అవగాహన ఒప్పందం కుదిరింది. జనసేన, బీజేపీ ఎమ్మెల్యేలు ఉన్నచోట ఆ పార్టీ నేతలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించారు. ఇక టీడీపీ ఎమ్మెల్యేలు ఉన్నచోట మిగిలిన రెండు పార్టీలకు 30 శాతం పదవులను కేటాయించాలని అవగాహన కుదుర్చుకున్నారు. ఈ క్రమంలోనే త్వరలో చేపట్టబోయే నియామకాల్లో మూడు పార్టీలకు తగిన ప్రాధాన్యం ఉంటుందని చెబుతున్నారు. ఈ నెలాఖరు లేదా, వచ్చేనెల మొదటి వారంలో రాష్ట్రస్థాయి పదవులను భర్తీ చేయాలని సీఎం భావిస్తున్నారు. ఆ తర్వాత దశలవారీగా నియోజకవర్గ స్థాయి పదవులను నియమిస్తారు. మొత్తం అన్ని నియామకాలను జూన్ నెలలోగా పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 214 మార్కెట్ కమిటీలు, సుమారు 11 వందల ఆలయాలకు ట్రస్టులను నియమించాల్సివుంది. వీటికి తగిన అభ్యర్థుల పేర్లు సూచిస్తూ తక్షణం ప్రతిపాదనలు పంపాల్సిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబు కూటమి నేతలను ఆదేశించారు. పార్టీ కోసం కష్టపడిన నేతలు, కార్యకర్తలకు తగిన ప్రాధాన్యమివ్వాలని సూచించారు. మొత్తానికి పదవుల జాతరకు ముఖ్యమంత్రి తెరతీయడంతో కూటమి కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారు. ఎవరికి వారు తమకు పదవులు వస్తాయనే ఆనందంతో ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రుల వద్దకు క్యూ కడుతున్నారు. ఏదిఏమైనా ముఖ్యమంత్రి నిర్ణయంతో రాష్ట్రంలో నామినేటెడ్ పదవులు అన్నింటికి ఒకేసారి మోక్షం లభించనుంది.

## ఏపీ డిప్యూటీ సీఎంపై

చాన్స్ అయితే దక్కలేదు. ఇక అదే గోదావరి జిల్లాలకు చెందిన మరో సీనియర్ నేత, మాజీ మంత్రి గోరంట్ల బుచ్చయ్యచౌదరి కూడా తన పొలిటికల్ కెరీర్ మొత్తంలో అతి తక్కువ సమయం మంత్రిగా చేసారు. ఆయనకు ఈసారి చాన్స్ వస్తే హ్యాపీగా రిటైర్ అయి ఉండేవారు. కానీ అది జరగలేదు దాంతో ఆయన కూడా కొంత ఇబ్బంది పడుతున్నారా అన్న చర్చ ఉంది. ఉమ్మడి విశాఖ జిల్లాకు చెందిన ఇద్దరు సీనియర్ నేతలు మాజీ మంత్రులకు కూడా మంత్రి పదవి దక్కలేదు. అందులో అయ్యన్నపాత్రుడికి స్పీకర్ ఇచ్చి రాజ్యాంగ పదవిని అప్పగించారు. మరో మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావుకు అయితే ఏ నామినేటెడ్ పదవీ దక్కలేదు అని అంటున్నారు. అలాగే మరో సీనియర్ ఉత్తరాంధ్ర నేత మాజీ మంత్రి కిమిడి కళా వెంకట రావుకు కూడా బిగ్ షాట్ అప్పటి మంత్రి అయిన బొత్స సత్యనారాయణను ఓడించినా కూడా మినిస్టర్ పోస్టు దక్కలేదు అన్న బాధ ఉంది అంటారు. ఇవన్నీ ఇలా ఉంటే పార్టీలో మూడు సార్లు పదవులు అనుభవించిన వారిని పక్కన పెట్టి కొత్త వారికి చాన్స్ ఇవ్వాలని లోకేష్ పదే పదే అంటున్నారు. అది కూడా సీనియర్లకు కొంత ఇబ్బందిగా ఉంది అని అంటున్నారు. దీంతో తమ వారసులకు అయినా అవకాశాలు వస్తాయా అన్న ఆలోచనలతో కొంతమంది ఉంటే మరికొంతమంది మాత్రం తమ అభిప్రయాలను గట్టిగానే బయటకు చెబుతున్నారు. లేటెస్ట్ గా స్పీకర్ అయ్యన్నపాత్రుడు డిప్యూటీ సీఎం పదవి లోకేష్ కి ఇవ్వాలన్న దాని మీద మాట్లాడుతూ ఈ డిమాండ్ చేయడానికి పార్టీ నాయకులు ఎవరు అని ప్రశ్నించారు. రాజకీయ డిమాండ్లు చేస్తే పదవులు వస్తాయా అని ఆయన వ్యాఖ్యానించారు. లోకేష్ కి ఏ పదవి ఇవ్వాలో నిర్ణయించాల్సింది నాయకులు కాదని ప్రజలు అని అయ్యన్న వ్యాఖ్యానించడంతో అది కాస్తా వైరల్ అయింది. ఆయన వ్యాఖ్యలు అలా ఉండగానే మరో సీనియర్ నేత గోరంట్ల బుచ్చయ్య చౌదరి కూడా ఇదే విషయం చెప్పారు. చంద్రబాబు సీఎం గా ఉన్నంత వరకూ మరో ఆలోచన కానీ మరొకరి విషయం కానీ చర్చకు రాదు అని అన్నారు. అంతటితో ఆయన ఆగకుండా డిప్యూటీ సీఎం అన్న ఆలోచన సరైనది కాదని అన్నారు. ఇప్పటికే డిప్యూటీ సీఎం గా పవన్ కళ్యాణ్ ఉన్నారని గుర్తు చేశారు. టీడీపీ కూటమి గెలుపునకు లోకేష్ కష్టపడి పనిచేశారని దానికి ప్రతిఫలంగా ఆయనకు ప్రభుత్వంలో మంత్రిగా సముచితమైన స్థానం దక్కిందని ఆయన గుర్తు చేశారు. టీడీపీ నాయకులు విషయాలు తెలుసుకోకుండా డిప్యూటీ సీఎం వాదన తీసుకుని రావడం కరెక్ట్ కాదని గోరంట్ల అన్నారు. మొత్తానికి చూస్తే టీడీపీలో జూనియర్ నేతలు అంతా లోకేష్ కి డిప్యూటీ సీఎం ఇవాలని కోరుతూ వస్తూంటే సీనియర్ నేతలు మాత్రం ఆ వాదనను పక్కన పెడుతున్నారు. లోకేష్ కి డిప్యూటీ సీఎం అన్నది ఇపుడు అంశం కానే కాదని వారు అనుభవపూర్వకంగా మాట్లాడుతున్నారు. లోకేష్ అయితే తనకు ఏ పదవి పార్టీ అప్పగించినా చేస్తాను తాను సాధారణ కార్యకర్తను అని పదే పదే చెబుతున్నారు. అయితే డిప్యూటీ సీఎం లోకేష్ కి ఇపుడు ఇస్తేనే సరైన సమయం అని పార్టీలో యంగ్ వింగ్ అంటోంది. మరి సీనియర్లు అయితే రాజకీయ సమతూకంతో మాట్లాడుతున్నారు. మొత్తంగా చూస్తే ఈ వివాదం ఇంకా కొనసాగుతుందా లాజికల్ ఎండ్ అవుతుందా అన్నది చూడాల్సి ఉంది.

## ఏపీపై మోదీ స్పెషల్ ఫోకస్

రూపాయల వరకు ఆదాయం ఉన్న మధ్య తరగతి ప్రజలు లెక్కలేనని పన్నులను చెల్లించాల్సి వస్తోందని కేజ్రీవాల్ ధ్వజమెత్తారు. టీచర్లు, లాయర్లు, వేతన జీవులు.. ఇలా అన్ని రంగాలకు చెందిన ఉద్యోగులు విపరీతంగా పన్నులను చెల్లిస్తోన్నారని, ఇది ట్యాక్స్ టెర్రరిజమని వ్యాఖ్యానించారు. ఈ పరిస్థితుల మధ్య కేంద్ర మంత్రివర్గం బుధవారం సమావేశం కాబోతోంది. ఉదయం 10 గంటలకు ఈ భేటీ ఏర్పాటుకానుంది. ప్రదానమంత్రి నరేంద్ర మోదీ దీనికి అధ్యక్షత వహించనున్నారు. బడ్జెట్ ప్రతిపాదనలు పార్లమెంట్ ఉభయ సభల ముందుకు రాబోతోన్న ప్రస్తుత పరిస్థితుల్లో ఈ మంత్రివర్గం భేటీ కాబోతోండటం ప్రాధాన్యతను సంతరించుకుంది. 2025-2026 వార్షిక బడ్జెట్ ప్రతిపాదనలే ప్రధాన అజెండా. దాదాపుగా తుది రూపాన్ని సంతరించుకుంటోన్న నేపథ్యంలో.. దీనిపై విస్తృతంగా మంత్రివర్గం చర్చించే అవకాశాలు ఉన్నాయి. రక్షణ మంత్రిత్వ శాఖతో పాటు, వ్యవసాయం, రైల్వేలు, జాతీయ రహదారులు వంటి రంగాలకు ఎంత మొత్తంలో బడ్జెట్‌ను కేటాయించారనే విషయం ప్రధానంగా ప్రస్తావనకు రావొచ్చు.

## సూపర్ సిక్స్ - సూపర్ ఫ్లాప్

లేదంటూ కొన్ని సార్లు మీడియా ముఖంగా, పలుమార్లు సోషల్ మీడియా వేదికగా ప్రశ్నించిన ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల.. తాజాగా "సూపర్ సిక్స్ - సూపర్ ఫ్లాప్" అంటు ఎక్స్ వేదికగా ఓ సుదీర్ఘమైన పోస్ట్ పెట్టారు. ఈ సందర్భంగా... కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలకు ఇక శుభం కార్డు పడ్డట్లే అని తెలిపారు. దీనికి నిన్న చంద్రబాబు ఇచ్చిన ప్రజెంటేషనే నిదర్శనమని.. నీతి ఆయోగ్ రిపోర్ట్ ముందుపెట్టి, డబ్బులుంటేనే పథకాలంటూ నీతి సూక్తులు చెప్పారని.. పథకాలు కావాలంటే ఆదాయం పెంచాలనే మాటలు మోకాలికీ బోడి గుండుకూ ముడిపెట్టినట్లుగా ఉందంటూ షర్మిల ఫైర్ అయారు. నమ్మి అధికారం ఇస్తే రాష్ట్ర ప్రజలను ఘోరంగా మోసం చేశారని మండిపడ్డారు. ఈ క్రమంలో... 50 లక్షల మంది అన్నదాతలను వంచించారు.. 80 లక్షల మంది విద్యార్థులకు ద్రోహం చేశారు.. 1.50 కోట్ల మంది మహిళలను మోసం చేశారు.. 50 లక్షల మంది నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుకున్నారు అని షర్మిల విమర్శించారు. ఈ సమయంలో 'హామీలు ఇచ్చేటప్పుడు ఈ విషయాలన్నీ తెలియదా..?' అని షర్మిల ప్రశ్నించారు. ఇందులో భాగంగా... పథకాలకు ఆర్థిక వెసులుబాటు లేదని.. అందుకు వైసీపీ ప్రభుత్వ ఆర్థిక విధ్వంసమే కారణమని చెబుతున్న బాబుకు.. "సూపర్ సిక్స్" పథకాల రూపకల్పనలో ఈ ఘోరం, రాష్ట్ర ఆర్థిక భారం కనబడలేదా..? రాష్ట్రం రూ.14 లక్షల కోట్ల అప్పుల్లో ఉందని చెప్పింది మీరేకదా..? అని నిలదీశారు! ఇదే సమయంలో... టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిని గెలిపిస్తే 100 రోజుల్లో పాలన గాడిన పెడతామన్న మీరే.. తీరా ఓట్లు పడిన తర్వాత ఇచ్చిన హామీలపై పడతపేచీ పెట్టడం ఎంతవరకూ సమంజసం..? అని షర్మిల ప్రశ్నించడం గమనార్హం. ఈ నేపథ్యంలో... సాకులు వెతకడం మాని పథకాల అమలుపై దృష్టి పెట్టాలని.. కేంద్రంలో పెద్దన్న పాత్ర పోషించే మీరు రాష్ట్రంలోని పరిస్థితిని మోడీకి చెప్పాలని.. పథకాలకు నిధులు అడగాలని.. గత ఐదేళ్లలో ఆర్థిక అరాచకం జరిగితే దర్యాప్తు జరిపించాలని.. పథకాలకు డబ్బులు ఇవ్వకపోతే బీజేపీకి ఇచ్చిన మద్దతు ఉపసంహరించుకోవాలని అని షర్మిల డిమాండ్ చేశారు! ఇప్పుడు ఏ గుడి మెట్లు కడుగుతావు పవన్..?: సూపర్ సిక్స్ పథకాలపై సీఎం చంద్రబాబు చేసిన వ్యాఖ్యలపై వైసీపీ మండిపడుతోంది. ఇందులో భాగంగా.. చంద్రబాబు మరోసారి వెన్నుపోటు పొడిచారని.. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయలేనని మోసం చేశారని మండిపడ్డారు భూమన కరుణాకర్ రెడ్డి. ఇదే సమయంలో.. ఎన్నికల ప్రచార సమయంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎంటో పవన్, చంద్రబాబుకు తెలియదా అని నిలదీశారు. ఎన్నికల సమయంలో ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినా.. వైఎస్ జగన్ కంటే ఎక్కువగా ఇస్తామని హామీ ఇచ్చారని.. ఇప్పుడేమో ఏరు దాటాక బోడి మల్లన్న చందంగా చంద్రబాబు తీరు ఉందని భూమన దుయ్యబట్టారు. ప్రస్తుతం చంద్రబాబుపై రాష్ట్ర ప్రజలు తీవ్రమైన ఆగ్రహంతో ఉన్నారని.. ప్రజలకు చంద్రబాబు తీరని ద్రోహం చేస్తున్నారని భూమన కరుణాకర్ రెడ్డి మండిపడ్డారు. ఈ నేపథ్యంలోనే పవన్ కల్యాణ్ ప్రస్థావన తెచ్చిన భూమన... చంద్రబాబు అబద్ధలా మాటలపై డిప్యూటీ సీఎం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇదే సమయంలో.. అబద్ధాలు చెప్పినందుకు ఇప్పుడు పవన్ కల్యాణ్ ఏ గుడిమెట్లు కడుగుతారో చెప్పాలని ఎద్దేవా చేశారు!

## సంబంధం లేదు

పోలీసు కస్టడీలో ఉన్న తులసిబాబు.. గుడివాడలో షాడో ఎమ్మెల్యేగా పనిచేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఆయనకు టీడీపీ ఎమ్మెల్యే రాము సహకరిస్తున్నారని, పార్టీ కూడా ఈ విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని రఘురామ క్రిష్ణం రాజు రెండు రోజు క్రితం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనిపై మంగళవారం మీడియాతో మాట్లాడిన టీడీపీ అధ్యక్షుడు పల్లా వివరణ ఇచ్చారు. 2021లో వైసీపీ ఎంపీగా ఉన్న రఘురామరాజుపై పోలీసు కస్టడీలోనే దాడి జరిగిందని, ఆయనను హతమార్చేందుకు కుట్ర జరిగిందని ఆరోపిస్తూ కూటమి ప్రభుత్వం రాగానే బాధితుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. దీనిపై కేసు నమోదు చేసిన గుంటూరు పోలీసులు అప్పటి సీఐడీ ఏఎస్పీ విజయపాల్ తోపాటు సీఐడీ మాజీ చీఫ్ సునీల్ కుమార్ ప్రధాన అనుచరుడిగా భావిస్తున్న తులసిబాబును అరెస్టు చేశారు. ఈ కేసులో అనుమానితుడిగా ఉన్న తులసిబాబుకు గుడివాడ టీడీపీ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సహకరిస్తున్నారని రఘురామ ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా తులసిబాబు గుడివాడలో ఎమ్మెల్యేకు ఎమ్మెల్యేగా కథ నడుపుతున్నారని కూడా రఘురామ విమర్శలు గుప్పించారు. దీంతో రఘురామపై దాడి చేసిన నిందితుడితో టీడీపీకి సంబంధాలు ఉన్నాయని ప్రచారం జరిగింది. దీనిపై సోషల్ మీడియా వేదికగా అనేక విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ అంశం పార్టీ ప్రతిష్ఠకు మాయని మచ్చగా మారుతుండటంతో టీడీపీ అధిష్ఠానం రంగంలోకి దిగింది. రఘురామపై దాడి చేసిన నిందితుడు తులసిబాబుతో పార్టీకి ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. అయితే జనవరి 8న తులసిబాబు అరెస్టు సందర్భంగా ఆయన అనుచరులుగా చెబుతున్న గుడివాడ టీడీపీ కార్యకర్తలు తులసిదళం పేరుతో హడావుడి చేశారు. రఘురామ కేసు టీడీపీకి ఎంతో ప్రతిష్ఠాత్మకంగా మారుతోంది. గత ప్రభుత్వంలో ఎన్నో అరచకాలు జరిగాయని ఆరోపిస్తున్న టీడీపీ.. అందుకు రఘురామపై కస్టోడియల్ టార్చరును ప్రధానంగా ప్రస్తావిస్తోంది. ఇలాంటి కేసులో టీడీపీ నేతగా ప్రచారం చేసుకుంటున్న కామేపల్లి తులసిబాబుకు సంబంధం ఉన్నట్లు ఆరోపణలు రావడం, అతడి కోసం గుడివాడ పార్టీ శ్రేణులు ధర్నాలు చేయడం చర్చనీయాంశమైంది. ఈ నేపథ్యంలో అప్రమత్తమైన పార్టీ హైకమాండ్ పార్టీతో తులసిబాబుకు ఎలాంటి సంబంధం లేదని వివరణ ఇచ్చుకోవాల్సివచ్చింది.

## ముందుకు రావాలి

పరిశ్రమ నెలకొల్ప బడిందని జిల్లా ఉద్యాన అధికారి బివి రమణ జిల్లా కలెక్టర్ వారికి వివరిం చారు ఈ పెట్టుబడి వ్యయం లో 90 శాతం రాయితీని జిల్లా పరి శ్రమల కేంద్రం అందిం చిందని తెలిపారు మొక్కల పెంపకానికి మట్టిని ఉప యోగించకుండా ఈ యొక్క కొబ్బరిపొట్టుతో తయారు చేసిన ఇటుకలను దుబాయ్ వంటి ప్రాంతాలలో మొక్కల పెంపకానికి మట్టికి బదులుగా ఇటుకలను వినియోగిస్తారని ఆయన తెలిపారు ఈ ఇటు కల ఎగుమతికి మంచి డిమాండ్ ఉందన్నారు. జియో టెక్స్టైల్ మ్యాట్లు ను రోడ్ల నిర్మాణంలో లేయర్ల మధ్య పటిష్టతకు బలోపేతానికి వినియోగిస్తారన్నారు, కొబ్బరి తాళ్లు బొమ్మల తయారీకి స్థానికంగా ముడిసరుకు లభ్యమవుతుందన్నారు ఈ యొక్క కార్యక్రమంలో కృషివల కొబ్బరి రైతుల ఉత్పత్తిదారుల కంపెనీ చైర్మన్ గణపతి వీర రాఘవులు, డొక్కా ఆది నారాయణ ముత్యాల జమీలు పరిశ్రమల కేంద్రం ప్రతినిధి మాధవి, స్థాని క పంచాయితీ అధ్యక్షులు ప్రసాద్ రైతు ఉత్పత్తి దారుల సంఘాల సభ్యులు తది తరులు పాల్గొన్నారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

బుధవారం/ జనవరి/29/2025

www.viswamvoice.com




# అప్పులపాలైన రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నాం

**ఏడాదిపాటు ఇబ్బందులుంటాయని ముందే ఊహించాం... దావోస్ పర్యటనతో పెట్టుబడులు, ఉద్యోగాలకు ఆస్కారం...**

**వైసిపి హయాంలో పెట్టుబడిదారులు పారిపోయారు.. అభివృద్ధి, సంక్షేమం ఎన్డీయే కూటమి రెండుకళ్ళు.. ఇచ్చిన హామీలు అన్నీ అమలు చేస్తాం ఎమ్మెల్యే గోరంట్ల**

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రంలో వైసిపి హయాంలో అనుసరించిన అస్తవ్యస్త విధానాలతో అప్పులపాలైన రాష్ట్రాన్ని గాడిలో పెట్టడానికి ఎన్డీయే కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందోనని టీడిపి సీనియర్ నేత, రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి చెప్పారు. గడిచిన ఐదేళ్లలో కుంటుపడిన అభివృద్ధి ని మళ్ళీ పట్టాలెక్కిస్తు న్నామన్నారు. రూరల్ ఎమ్మెల్యే ఎమ్మెల్యే గోరంట్ల మంగళవారం ఉదయం ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ టీమ్ జరిపిన దావోస్ పర్యటనతో ఆరు లక్షల కోట్ల పెట్టుబడులు, నాలుగు లక్షల ఉద్యోగాలు రాబోతున్నాయని సంతోషం వ్యక్తంచేశారు. పదవి కోల్పోయినా వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా ద్వారా కూటమిపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని గోరంట్ల విమర్శించారు.జగన్ పాలనలో పెట్టుబడులు వెనక్కు పోయాయని, పారిశ్రామిక విధానం విచ్ఛినం చేసేశారని, ఫలితంగా పెట్టుబడి దారులు పారిపోయారని ఆయన విమర్శించారు. విశాఖ , రాయలసీమ కేంద్రాలుగా కూటమి ప్రభుత్వంలో పెట్టుబడులు రాబోతున్నాయని, ప్రతి జిల్లాను ఒక యూనిట్ గా పరిశ్రమలు ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన చెప్పారు. గడిచిన ఐదేళ్లలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టేసి, అన్ని రంగాలను దెబ్బతీయడం వలన సరిచేయడానికి ఏడాది సమయం పడుతుందని ముందే ఊహించామని గోరంట్ల అన్నారు. చేసిన అప్పులపై వడ్డీలు కట్టడానికి, బకాయిలు తీర్చడానికే నిధులన్నీ సరిపోతున్నాయని ఆయన చెప్పారు. అయినప్పటికీ



ఒక్కొక్కటి ప్రభుత్వం చేసుకు వస్తోందని, ఇచ్చిన హామీలు అన్నీ అమలు చేస్తామని అయన స్పష్టం చేసారు. ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, ఫీజు రీ ఇంబర్స్ మెంట్ వంటివన్నీ ఒక్కొక్కటి అమలు చేస్తామమని గోరంట్ల చెప్పారు. వచ్చే బడ్జెట్ లో కేటాయింపులు ఉంటాయని ఆయన సూచించారు. అభివృద్ధి సంక్షేమం రెండుకళ్లుగా భావించి ప్రణాళికా బద్ధంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో మల్టీ లెవెల్ అభివృద్ధి దిశగా ఎన్డీయే ప్రభుత్వం కృషి చేస్తోందని గోరంట్ల చెప్పారు. పరిశ్రమలు, సంస్థలు స్థాపించే కృషి జరుగుతోందన్నారు. కేంద్రం ఇచ్చే నిధులను సద్వినియోగం చేసుకుని అన్ని పనులు ప్రణాళికాబద్ధంగా చేస్తున్నట్లు గోరంట్ల చెప్పారు. వైసిపి హయాంలో నిర్లక్ష్యం చేసియాన్ రోడ్లు ఇప్పుడు వేగంగా వేస్తున్నామని ఆయన చెప్పారు.పార్టీ మారినాసరే తప్పు చేసిన వారికి శిక్ష తప్పదు డబ్బుంటే పార్టీలు మారితే చాలు అనుకునే వాళ్ళనీ మేము సహించబోమని, తప్పు చేసిన వారికి శిక్ష తప్పదని ఒక ప్రశ్నకు సమాధానంగా గోరంట్ల వ్యాఖ్యానించారు. విజయ సాయిరెడ్డి విశాఖ కేంద్రంలో వేల ఎకరాలు దోచుకుని, కోట్లాది రూపాయలు దోపిడీ చేసారని, అప్పుడూ ఇప్పుడూ కూడా ఆయన ఏ 2 అనే సంగతి మరిచిపోతే ఎలాగని ఆయన చురకలంటించారు. ప్రతిపక్షంలో ఉండే కేసులు పెట్టకుండా ఏడిపించడం ఉన్నవాళ్లు వస్తే పర్వాలేదు... కేసులు పెట్టి రౌడీయిజం చేసే వాళ్ళు మాకొద్దు అని ఆయన స్పష్టంచేసారు. రాబోయే రెండేళ్లలో వైఎస్ఆర్సిపిని జగన్మోహన్ రెడ్డి నిలబెట్టలేడని ఆయన విశ్లేషించారు. పార్టీకోసం కష్టపడి అంకితభావంతో పనిచేసిన నాయకుల్ని కార్యకర్తలను ప్రోత్సహించాలని, వైసిపి హయాంలో ఎన్నో ఒడిడుకులు ఇబ్బందులు ఎదుర్కొని పనిచేసినవార్ని గుర్తించాల్సి ఉందని ఆయన స్పష్టంచేశారు. దయాఫ్రమ్ వాల్ అంటే తెలియనివాడు ఇరిగేషన్ మంత్రి చేసిన వ్యక్తి అంబటి... వీరి అసమర్ధత వల్ల దయా ఫ్రమ్ వాల్ కొట్టుకుపోయిందని మరో ప్రశ్నకు సమాధానంగా గోరంట్ల వ్యాఖ్యానించారు. పంచాయితీలు మర్జింగ్ విషయంలో ఇబ్బందులు ఉన్నాయి...రూరల్ లో కొన్ని సిటీ లో కలిసి పోయాయి, కోర్టు కేసులు క్లియర్ చేసి, ఎన్నికలు పెట్టాలి అని గోరంట్ల వ్యాఖ్యానించారు. 12 ఏళ్ల నుండి మేయర్ మున్సిపల్ ఎన్నికలు జరగక పోవడం మామూలు విషయం కాదని అన్నారు. మేయర్ సీటుని అందరూ ఆశించడం సహజమని అయితే పార్టీలన్నీ కూర్చుని నిర్ణయం చేస్తాయని అన్నారు. .రాజమండ్రి సీటు మీద..రూరల్ పైన నాకు మంచి పట్టు ఉందని, బుచ్చయ్య చౌదరిని ఎవరు ఏమార్చలేరని ఆయన అన్నారు. ఎంపీపీ వెలుగుబంటి ప్రసాద్, రూరల్ మండలం తెదేపా అధ్యక్షులు మత్సేటి ప్రసాద్, జిల్లా తెదేపా ఉపాధ్యక్షులు మార్ని వాసుదేవ్ సమావేశంలో పాల్గొన్నారు.

## ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో
# ఎంపీ పురందేశ్వరి



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఆంధ్రప్రదేశ్ బిజెపి అధ్యక్షురాలు, రాజ మండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి పాల్గొన్నారు. సుల్తాన్ పురిలో బిజెపి అభ్యర్థి కరణ్ సింగ్ కర్మ కు మద్దతుగా వివిధ ప్రాంతాల్లో ఓటర్లను స్వయంగా కలుస్తూ కమలం గుర్తుకి ఓటువేసి, బిజెపిని ఆశీర్వదించాలని ఆమె కోరారు. ఢిల్లీ ఎన్నికల మేనిఫెస్టోను వివరిస్తూ ఎంపీ పురందేశ్వరి ప్రచారం చేసారు. ఎపి బిజెపి ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, తెలంగాణ రాష్ట్రం నుండి మాజీ ఎంపీ నర్సయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు. పలుచోట్ల పార్టీ శ్రేణులు పుష్పగుచ్ఛాలు అందజేశారు.పలువురు గ్రూప్ ఫోటోలు దిగారు. 70 అసెంబ్లీ స్థానాలున్న ఢిల్లీ ఎన్నికలకు ఈనెల 20వ తేదీతో నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియడంతో ప్రచారం జోరందుకుంది.కాగా ఫిబ్రవరి 5వ తేదీ బుధవారం పోలింగ్ నిర్వహిస్తారు. ఫిబ్రవరి 8వ తేదీన ఓట్లు లెక్కించి ఫలితాలు ప్రకటిస్తారు.

## అంగన్వాడీ సహాయకులకు
# నియామక పత్రాలు అందజేత



**రాజవొమ్మంగి విశ్వం వాయిస్ న్యూస్ :** రాజవొమ్మంగి, అంగన్వాడీ కింద రంపచోడవరం డివిజన్ లో అంగన్వాడీల కింద కొత్తగా ఏర్పడిన 39 కొత్త అంగన్వాడీ కేంద్రంలకు గాను 37 మందికి అంగన్వాడీ సహాయకులకు సోమవారం రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి చేతుల మీదుగా వారికి నియామక పత్రాలను ఇవ్వడమైనది సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాక్షం అంగన్వాడి,పోషణ్ 2.0, పిల్లలు,గర్భిణీ స్త్రీలు,బాలింతలకు పోషకాహారం ఆరోగ్యాన్ని మెరుగుపరిచే కార్యక్రమని అన్నారు. ఈ కార్యక్రమం అంగన్వాడీ కేంద్రాల నెట్వర్క్ ద్వారా అమలు చేయబడుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో రంపచోడవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు ఎం విజయభాస్కర్,సీడిపివో లు సంధ్యా రాణి,లక్ష్మి ప్రసన్న,పార్టీ ప్రధాన కార్యదర్శి పెంటపాటి అనంత మోహన్,మాజీ మండల అధ్యక్షులు ఆడబాల బాపిరాజు,బిజెపి నాయకులు వీరబాబు,జనార్ధన్,కారు లక్ష్మి,పెంటమ్మ,సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి తిరు కళ్యాణ ఉత్సవాల్లో
# భక్తులు ఏ విధమైన అసౌకర్యానికి గురికాకూడదు

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఫిబ్రవరి 4 నుండి 13వ తేదీ వరకు .అంతర్వేది గ్రామంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి తిరు కళ్యాణ ఉత్సవాలను భక్తులకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా అత్యంత వైభవోపేతంగా ఘనంగా అధికారులు సమన్వ యంతో నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిషా%శీ%తి జిల్లా స్థాయి అధికారులను ఆదేశిం చారు. మంగళవారం అంతర్వేది దేవాలయ పరిసర ప్రాంతాలు పరిశీలించి అనంతరం అతిథిగృహం నందు జిల్లాస్థాయి అధికారులు ఎంపీడీవోలు తాసిల్దార్లతో ఉత్సవ ఏర్పాట్లు సన్నద్ధతపై సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా పూర్తిస్థాయిలో అన్ని ఏర్పాట్లు పటిష్టం చేయాలని ఆదేశించారు ఉత్సవాల ఆరు సెక్టార్లను దైవ దర్శనం కళ్యాణోత్సవం చక్రస్నానం తెప్పోత్సవం చక్రస్నానం అధికారులతో నియమిం చడం జరిగిందన్నారు. దేవాలయ ప్రాంతం బీచు బోటు పార్కింగ్ తదితర ప్రాంతాలను భక్తులు సులభతరంగా గుర్తించేం దుకు పంచా యతీరాజ్ విభాగం వారు సైన్ బోర్డులు దేవాలయ ప్రాంగణం నందు లైట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు దేవస్థాన ము నందు ప్రధాన కమాండ్ కంట్రోల్ రూమ్ బీచ్ వద్ద మినీ కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు 21 శాఖలు సిబ్బంది 24 / 7 పనిచేయడం జరుగుతుం దని కమాండ్ కంట్రోల్ రూమ్ నందు అధికారుల సెల్ నెంబర్లు ప్రదర్శించ డం జరుగుతుందని తెలిపారు పార్కింగ్ బస్టాండు తదితర ప్రాంతాలు ఒక పద్ధతిలో ఉండే విధంగా పోలీస్ అధికారులు పంచాయతీ అధికారులు పూర్తి సమన్వయం వహించాలన్నారు జిల్లా రవాణా అధికారి ఉత్సవాలకు వచ్చే యాత్రికుల వాహనాలు ఓవర్ లోడ్ లేకుండా ఎప్పటికప్పుడు పరివేక్షించాలని ఆదేశించారు ఆర్డబ్ల్యూఎస్ అధికారులు త్రాగునీటి ఏర్పాట్లు మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు



చేయాలన్నారు జిల్లా పంచాయతీ అధికా రి జిల్లా నీటి యాజమా న్య సంస్థ ఏపీ డి దేవ స్థాన పరిసర ప్రాంతాలలో పారిశుద్ధ్యం వ్యవస్థను పర్యవేక్షించాలని ఆదేశిం చారు. భక్తులకు పారిశు ధ్య పరంగా ఉత్సవాలలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పారిశుద్ధ్య బృందాలు చూడాలని సూచించారు. దేవాలయ పరిసర ప్రాంతాలలో డి ఎల్ డి ఓ పి ఓ పి ఆర్ డి లు పారిశు ద్ధ్యన్నీ పరిశీలించి పారిశుద్ధ్య సిబ్బంది ద్వారా పారిశు ధ్య మెరుగుదలకు చర్య లు చేపట్టాలన్నారు ప్రధాన కమాండ్ కంట్రోల్ రూమ్ కు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.ఆర్.సి వారు ఇన్చార్జిగాను మినీ కమాండ్ కంట్రోల్ రూమ్ కు డి ఆర్ డి ఎ పి డి ఇంచార్జిగాను వ్యవహరించాలన్నారు ట్రాన్స్కో వారు ఫిబ్రవరి తేదీ నుండి 13వ తేదీ వరకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడంతోపాటు రథోత్సవానికి విద్యుత్తు వైర్లు ఆటంకం లేకుండా చూడాలన్నారు ఏడి సర్వే వారు దేవస్థానం బీచ్ తదితర ప్రాంతాల మ్యాపులను అన్ని వసతులతో తయారు చేయాలన్నారు. దేవ స్థానం వారు దేవాలయం లోపల భాగంలో బారికే డింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు జిల్లా పౌరసరఫరాల అధికారులు తూనికలు కొలతల అధికారులు కళ్యాణ ఉత్సవాలలో షాపుల యజమాన్యాలు వస్తువులను అధిక ధరలకు విక్రయించకుండా నియంత్రించాలన్నారు. కళ్యాణ వేదిక వద్ద ఆర్డీఓ కొత్తపేట వారు ఇన్చార్జిగా వ్యవహరించాలని ప్రతి బ్లాక్ కు ఒక ఎంపీడీవో ఒక తాసిల్దారు ఇన్చార్జిగా వ్యవహరించాలన్నారు రథోత్సవానికి పిడి డ్వామా వారు ఇన్చార్జిగా ఉంటూ పోలీస్ అధికారు లు సహకారంతో శాంతి భద్రతలు రోప్ పార్టీ నిర్వహణ చర్యలను చేపట్టాలన్నారు. రథోత్సవ ప్రక్రియను దేవస్థానం ఈవోలు ఆర్ అండ్ బి అధికారులు పర్యవేక్షించాలన్నారు అగ్నిమాపక మరియు విపత్తు స్పందన సంస్థ అగ్నిమాపక వాహనాలను ఏర్పాటు చేయాలన్నారు చక్రస్నానానికి సంబం ధించి ఆర్డీఓ రామచం ద్రపురం వారు ఇన్చార్జిగా వ్యవహరించా లన్నారు తెప్పోత్సవానికి పడవలు ఫిట్నెస్సు పోర్ట్ అధికారులతో సర్టిఫై చేయించాలన్నారు మత్స్యశాఖ బోట్లు గజ ఈతగాళ్లను నియమిం చాలన్నారు. మెరైన్ పోలీసులు బీచ్ వద్ద సెక్యూరిటీ అమలు చేయాలన్నారు వైద్య ఆరోగ్య శాఖ వారు మెడికల్ క్యాంపులు నిర్వహించాలన్నారు సత్రాలు ఇతర ఫుడ్ స్టాల్స్ సరఫరా చేసే ఆహారాన్ని ఫుడ్ సేఫ్టీ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ప్రసాదాలు సరఫరా లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు 21 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి వాటిని ప్రధాన కమాండ్ కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేయాలని ఆదేశించారు జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్సిసి టీములను నియమించాలని సమా చార పౌర సంబంధాలు శాఖ వారు ప్రతిరోజు నిర్వహించే కార్యక్రమాల నిర్వహణ తీరును స్థానిక ఆర్డిఓ పాత్రికేయులకు తెలియజేసే విధంగా ఏర్పాటు చేయాలన్నారు ప్రతి శాఖ సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు ఆర్టీసీ వారు రావులపాలెం రాజోలు, నరసాపురం తదితర ప్రాంతాల నుండి బస్సులు మల్కిపురం వరకు నడపాలని మల్కిపురం నుండి షటిల్ బస్సులు దేవస్థానం వరకు నిర్దేశిత రూట్లో భక్తులను తరలిం చాలన్నారు. ఈ కార్య క్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు బాలాజీ డిఆర్ఓ రాజకుమారి ఆర్డీవోలు పి శ్రీకర్ డి అఖిల కె మాధవి, దేవస్థానం ఈవో సత్యనారాయణ జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు

## జనవరి ఆఖరుకు ఆంధ్రా అంగన్వాడీలకు
# ఆధార్ పూర్తి కావాలి

**అంగన్వాడీ కేంద్రాలను మరింత బలోపేతం చేయాలి**

**బాలల హక్కుల పరిరక్షణ సమితి సభ్యురాలు బత్తుల పద్మావతి**



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ లోని అన్ని అంగన్వాడి కేంద్రాలను బలోపేతం చేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నా యని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ సమితి సభ్యురాలు బత్తుల పద్మావతి పేర్కొన్నారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం అన్నవరం అంగన్వాడీ 2 కేంద్రాన్ని ఆమె సోమవారం పరిశీలించారు. అంగన్వాడి కేంద్రంలోని దస్త్రాలను, మూల ఆహార పదార్థాల నిఖర నిల్వలను, చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందించే విధానాన్ని, సక్రమంగా అందుతుందా లేదాని ఆమె పరిశీలించారు. బలహీన పిల్లలు, బలహీన పిల్లలు ఎంత మంది ఉన్నారో పరిశీలించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పౌష్టికాహారం ఏ విధంగా అందిస్తున్నారని ఆరా తీశారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్నటువంటి సరుకులు గర్భిణీలకు బాలింతలకు సరైన రీతిలో అందుతున్నాయా లేదా అనే దానిపై చిన్నారులు, వారి తల్లులను కూడా ఆరా తీశారు. ఏమైనా లోటుపాట్లు ఉంటే సరిదిద్దుకోవాలని పద్మావతి కింది స్థాయి సిబ్బందికి సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తున్న పౌష్టికాహారాన్ని సిబ్బంది లబ్దిదారులకు అందిస్తున్న, అందాల్సిన వివరాల గురించి తల్లులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని సూచించారు. ఆహారం అందించడంలో ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి, కేంద్రాల్లో సేవలను మెరుగు పరచడానికి అవసరమైన కొన్ని సలహాలు సూచనలు ఇచ్చారు. ప్రతీ నెలా అంగన్వాడి కేంద్రాలను తనిఖీలు చేయాలని, అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేసే దిశగా సూపర్వైజర్లు, సిడిపివోలు ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని శంఖవరం ఐసిడిఎస్ సిడిపివో పద్మావతి, కత్తిపూడి సెక్టార్ సూపర్వైజర్ రజనీలకు పద్మావతి సూచించారు. తను పరిశీలించిన అంగన్వాడీ కేంద్రం సేవలపై సంతృప్తిని వ్యక్తం చేశారు. పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారాన్ని బత్తుల పద్మావతి పంపిణీ చేశారు. అనంతరం స్థానిక మీడియాతో బత్తుల పద్మావతి మాట్లాడారు. ఆమె మాటల్లోనే యధావిధిగా... ఆంధ్రప్రదేశ్ లోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు, వారి తల్లి దండ్రులకు తాజాగా ఆధార్ అనుసంధాన నమోదు ప్రక్రియను సంపూర్ణంగా తప్పనిసరిగా పూర్తి చేయాలని తమ సిబ్బందిని ఆదేశించామన్నారు. ఇప్పటికే కొన్ని జిల్లాల్లో కొందరు పిల్లలకు ఆధార్ నమోదు ఇంకా పూర్తి కానందున ఈ జనవరి నెల ఆఖరు లోపున ఆధార్ అప్డేట్ చేయాలని అన్ని జిల్లాలకూ ఆదేశించాం. తాను పరిశీలిస్తున్న శంఖవరం మండలం అన్నవరం 2 అంగన్వాడి కేంద్రంతోపాటు కాకినాడ జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లోని పిల్లలు అందరకూ ఆధార్ అప్డేట్ చేయాలని అంగన్వాడీ కార్యకర్తలను ఆదేశించాం అన్నారు. రాష్ట్రంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలనూ అన్ని రకాలుగానూ బలోపేతం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. టు ఎఫెక్టివ్ ఇంప్లిమెంటేషన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ మెకానిజం మీద రాష్ట్ర ప్రభుత్వం ట్రాక్ చేస్తోంది. ప్రతీ నెలకోసారి సిడిపీఓలు, సూపర్వైజర్లతో అంగన్వాడీ కేంద్రాల్లోని పిల్లల తల్లులు, గర్భవతులకు కౌన్సిలింగ్ ఇప్పిస్తున్నాం. పుట్టిన బిడ్డలను ఎలా సంరక్షించాలి, ఎలాంటి పౌష్టికాహారాన్ని మాతా, శిశువులు తీసుకోవాలి, ఎలాంటి ఆరోగ్య, పరిశుభ్రం పరమైన చర్యలు తీసుకోవాలనే అంశంపై ఇప్పటికే తల్లులకు ఇస్తున్న కౌన్సిలింగును ఇకపై తండ్రులకు కూడా కౌన్సిలింగ్ ఇస్తాం. పిపి 1, పిపి 2ల ద్వారా ప్రతీ చిన్నారి కార్యకలాపాలు, పూర్వ ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయాల్సిన అవసరం ఐసిడిఎస్ మీద ఉంది. ఇందుకు సంబంధించిన కార్యాచరణ చర్యలను తీసుకుంటున్నాం. పాఠశాలల బయట తిరుగుతున్న చిన్నారులను గుర్తించి విద్యాశాఖ ద్వారా వారిని పాఠశాలల్లో చేర్పించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించాం. బాలకార్మిక వ్యవస్థ, బాలికల మీద లైంగిక వేధింపులు, పోక్సో కేసులు లేకుండా నివారించడానికి సచివాలయాల మహిళా సంరక్షణా కార్యదర్శులు ప్రతీ నెలా ప్రతీ బడికీ వెళ్ళి పిల్లల్లో అవగాహన కల్పించాలని ఆదేశించాం. బాలికల మీద లైంగిక వేధింపులు లేకుండా బాలికలు వారి సొంతంగా ఏవిధమైన జాగ్రత్తలు తీసుకోవాలో ఐసిడిఎస్. సీడీపీఓలు, సూపర్వైజర్లు కూడా అవగాహన కల్పించాలి, బాలికలపై లైంగిక వేధింపులు తదితర అంశాలపై పిల్లలకు ఇప్పటికే నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టాలని ఆదేశించామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ సమితి సభ్యురాలు బత్తుల పద్మావతి వెల్లడించారు.

# ఉద్యోగ భద్రత కల్పించాలి

**2వ రోజుకు విఓఎల నిరసన దీక్ష**



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఉద్యోగ భద్రత కల్పించాలని, మూడేళ్ల కాలపరిమితి రద్దు చేయాలని, వేతన బకాయిలు చెల్లించాలని విఓఎలు డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా విఓఎలు కలెక్టరేట్ వద్ద రెండోరోజైన మంగళ వారమూ నిరసన దీక్షను కొనసాగించారు. యూనియన్ జిల్లా అధ్యక్షులు జి.స్వరూపరాణి అధ్యక్షతన జరిగిన ధర్నాలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.సుందర్‌బాబు, సిఐటియు జిల్లా కార్యదర్శి బి.పూర్ణిమరాజు, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ఎస్.మూర్తి, విఓఎల సంఘం జిల్లా కార్యదర్శి ఎన్.మహాలక్ష్మి మాట్లాడారు. నూతన ప్రభుత్వం వచ్చిన తర్వాత రాజకీయ వేధింపులు ఎక్కువయ్యాయన్నారు. అంతేకాకుండా విఓఎలను అక్రమంగా తొలగిస్తున్నారన్నారు. తమ ఇష్టం వచ్చినట్టు వహరిస్తామంటూ అధికార పార్టీ నాయకులే అక్రమంగా తొలగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తొలగించిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులే నేరుగా వెళ్లి తెల్ల కాగితాలపై సంతకాలు చేయించి, గ్రూపుల ఆమోదం తీసుకోకుండా, గ్రామ సంఘం సమావేశాలు ఏర్పాటు చేయకుండా విఓఎలను తొలగించడం దుర్మార్గమన్నారు. విఓఎలను విధుల్లోకి తీసుకోవాలని కోర్టులు ఉత్తర్వులు ఇచ్చినా అధికారులు అమలు చేయకుండా ఉత్తర్వులను ఉల్లంఘిస్తున్నారన్నారు. మూడు సంవత్సరాల కాల పరిమితి సర్క్యులర్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.గత 6నెలలుగా వేతనాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. విఓఎలకు గ్రూపు ఇన్సూరెన్స్‌ను వర్తింపజేయాలన్నారు. దీక్ష అనంతరం జిల్లా రెవెన్యూ అధికారికి వినతిపత్రాన్ని అందించారు. ఈ దీక్షలకు ఎపి ఆశా వర్కర్స్ యూని యన్ జిల్లా కార్యదర్శి ఎం.వెంకటలక్ష్మి, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జువ్వల రాంబాబు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు భాస్కర్, ఎన్.రాజా, డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ వి.రాం బాబు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో యనియన్ జిల్లా కార్యదర్శి ఎన్.మహాలక్ష్మి, హెచ్‌వి.రమాదేవి, మందపాటి సుజాత, కె.గణికమ్మ, విప్పర్తి అర్చన, మందపాటి సత్యవతి, కొవ్వూరు శ్రీదేవి, సూర్యకుమారి, సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## పంట కాలువల ఆధునీకీకరణ ప్రారంభం

**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్:** దాళ్వా వరి పంటకు అవసరమైన సాగునీరు అందించేందుకు పంట కాలువల ఆధునీకీకరణ పనులను ప్రారంభించారు. పంట కాలువలలో చెత్తాచెదారం పేరుకు పోవడంతో పాటు తూటికాడ, గుర్రపుడెక్క పెరిగిపోవడంతో సాగునీరు సక్రమంగా అందడం లేదు. దీంతో పంట పొలాల రైతులు ఇక్కట్లకు గురవుతున్నారు. గత రెండు మూడు ఏళ్లుగా పంట కాలవలను ఆధునికీ కరించకపోవడంతో సాగునీటి ప్రవాహం అంతంత మాత్రమే ఉంటుంది. దీనిని పరిశీలించిన ఇరిగేషన్ అధికారులు కాలువల పూడిక తీతకు అనుమతులు తీసుకుని అవసరమైన నిధులు మంజూరు కావడంతో మండలంలోని ఇంజరం కెనాల్ ను ఆధునీకరణ పనులు ప్రారంభించారు.



## జొన్నాడలో ఉచిత కంటి వైద్య శిబిరం

**ఆలమూరు (కోనసీమ), విశ్వం వాయిస్ న్యూస్:** మండలంలోని జొన్నాడలో గొడవర్తి సత్యనారాయణమూర్తి, పద్మ దంపతుల సౌజన్యంతో ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యం లో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా నియోజకవర్గ టిడిపి యువ నాయకులు బండారు సంజీవ్ ముఖ్య అతిథిగా హాజరై దాతలతో కలిసి శిబిరాన్ని ప్రారంభించారు. అలాగే ఆ గ్రామంలో ఉన్న ఆరు అంగన్వాడి కేంద్రాలకు, దాతలు ఆరు బీరువాలను సమకూర్చగా ఆయన చేతుల మీదుగా అంద జేశారు. ఈ కార్యక్రమంల సర్పంచ్ కట్ట శ్రీనివాసరావు, మాజీ ఉపసర్పంచ్ తాడి శ్రీనివాసరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ఈదల నల్లబాబు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బీవీసీ భట్లపాలెం క్యాంపస్‌లో రహదారి భద్రతా అవగాహన సదస్సు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో భట్లపాలెం బీవీసీ ఇంజనీరింగ్ కళాశాల నందు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్ బాలయోగి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి విద్యార్థి డ్రైవింగ్ లైసెన్స్ తీసుకున్న తర్వాతనే వాహనాలు నడపాలి అని అలాగే హెల్మెట్ లేకుండా వాహనం తీయకూడదని ఉదాహరణలు తో వివరించారు. సోషల్ మీడియా లో ఎంత అవగాహన తో ఉంటున్నారో రహదారి భద్రత పట్ల అంతే భాధ్యతగా ఉండాలి అని విద్యార్థులు కు వివరించి వారిచే ప్రతిజ్ఞ చేయించారు. అధికారులతో కూడా మాట్లాడి విద్యార్థులకు లైసెన్స్‌ల కోసం ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి వారికి లైసెన్స్‌లు ఇప్పించాలి అని అలాగే విద్యార్థులుకు ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కలిగించాలి అని సూచించారు. జిల్లా రవాణా అధికారి డి శ్రీనివాసరావు మాట్లాడుతూ లైసెన్స్ లేకుండా వెహికిల్ నడిపితే తల్లి తండ్రులు శిక్షర్హులు అవుతారు అని కావున బాధ్యత గా వ్యవహారించాలి అని తెలిపారు కళాశాల చైర్మన్ కృష్ణ సతీష్ మాట్లాడుతూ మన కళాశాల విద్యార్థులు మిగతా విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలి అని అందరూ ట్రాఫిక్ రూల్స్ ఖచ్చితంగా పాటించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కె రవి కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ జె . వి.జి.రామారావు ఏ ఒ కృష్ణారావు, ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ దుర్గారావు, పీడీ రవిసుధీర్ తదితురులు పాల్గొన్నారు.

## చమురు సహజవాయు పర్యావరణానికి విఘాతం కలగకుండా జాగ్రత్తలు పాటించాలి

### జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** చమురు సహజవాయు వుల సంస్థ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో వెలికి తీస్తున్న చమురు సహజవాయు వుల మూలంగా పర్యా వరణానికి ఎటువంటి విఘాత కలగకుండా అన్ని జాగ్రత్తలు పాటిం చాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ఆయిల్ కంపెనీల ప్రతినిధులకు సూచించారు. మండల పరిధిలోని మోడేకుర్రు గ్రామంలో ఓఎన్జిసి వారి ఆధ్వర్యంలో నెలకొల్పిన న్యూ జనరేషన్ రిగ్గు స్టేట్ ఆఫ్ ఆర్ట్ టెక్నాలజీ అమల్లో భాగంగా ఏర్పాటు చేసిన అధునాతన రిగ్గు



పనితీరును ఆయన పరిశీలించారు. ఈ రిగ్గు పనితీరు అంతా ఆటోమే టిక్గా ఆపరేషన్ అవుతుందని ఎస్టేట్ సపోర్ట్ మేనే జర్ జి శ్రీనివాస్ జిల్లా కలెక్టర్కు వివరించారు. ఇది అధునా తనమైన సాంకేతిక టెక్నాలజీతో పనిచేస్తుందని ఆయన జిల్లా కలెక్టర్ వారికి తెలియజేశారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ రిగ్గు పని తీరు మూలంగా పర్యావరణానికి ఏ విధమైన హాని కలుగ



కుండా చూడా ల్సిన బాధ్యత ఓ యన్ జి సి అధికారులు దేనని సూ చించారు ఓ ఎన్ జి సి కార్యకలాపాలకు సంబం ధించి ఎటువంటి సహకారం కావాలన్నా తనను సంప్రదించవ చ్చునని జిల్లా యంత్రాం గం ద్వారా ఆ యొక్క సహకారాన్ని సంపూర్ణంగా అందించేందుకు తాము సంసిద్ధంగా ఉన్నామన్నారు. స్థానిక ప్రాంత అభివృద్ధికి చమురు సంస్థలు ఇతోది కంగా సహాయ పడాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో డోలా కిషోర్ లోకల్ మేనేజర్ ఆర్ పి సింగ్ మండల్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఓ ఎన్ జి సి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## భక్త ఆంజనేయ స్వామి ఆలయంలో సీనియర్ సివిల్ జడ్జి ప్రత్యేక పూజలు



**రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురం పట్టణంలో రాజగోపాల్ సెంటర్ లో వేంచేసి యున్న శ్రీ సీతారామ భక్త వీరాంజనేయ స్వామి వారి ఆలయంలో రామచంద్రపురం సీనియర్ సివిల్ జడ్జి కే.వెంకటేశ్వరరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజలో జడ్జితో పాటు రామచంద్రపురం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పిల్లి మురళీ మోహన్, వెంకటరమణ, ఉపాధ్యక్షులు పలివెల సత్యనారాయణ, సీనియర్ న్యాయవాది దొమ్మలపాటి సత్యనారాయణ పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అక్కిరెడ్డి శ్రీను,దొడ్డ ప్రసాద్,పడాల బాబి తదితర పెద్దలు స్వాగతం పలికి ఆలయ మర్యాదలతో సత్కరించి, స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు. తీర్థ ప్రసా దాలు అందించి ఆలయ అర్చకులచే ఆశీర్వచనం చేయించారు వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ప్రతి ఏటా మాదిరిగానే వైకుంఠ ఏకాదశి అనంతరం భారీ అన్న ప్రసాద వితరణకు సీనియర్ సివిల్ జడ్జ్ ని ఆహ్వానించడం జరిగిందని తెలిపారు.

### కలెక్టర్ కార్యాలయం వద్ద యానిమేటర్ల ధర్నా

**అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్:** నెలలుగా బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని కోరుతూ వెలుగు యానిమేటర్ల యూనియన్ రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టారు. 25 సంవత్సరాల నుంచి యానిమేటర్ వృత్తి మీద ఆధారపడి కుటుంబాలు జీవిస్తుంటే ఉన్నట్టుండి వాళ్ళని తొలగించడం అన్యాయమని పేర్కొన్నారు.

## డ్రెయిన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

### ఎంపీ బోస్



**రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురం మండలం కందులపాలెం గ్రామం శివారు గొల్లలచెరువులో పిల్లి సుభాష్ చంద్రబోస్ ఎంపీ నిధులతో డైనేజి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో డ్రైనేజీ లేక నీరు నిల్వ ఉండడం వల్ల స్థానికుల ఇబ్బంది పడుతున్నా విషయాన్ని గ్రామ పెద్దలు స్థానిక యువ నాయకులు వైట్ల హరికిషన్ సంప్రదించగా, సేవాభావంతో హరి కిషన్ విషయాన్ని రాజ్యసభ సభ్యులు ఎంపి పిల్లి సుభాష్ చంద్రబోస్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.అయితే వెంటనే బోస్ స్పందించి డ్రెయిన్ నిర్మాణ పనులను చేపట్టాలని ఎంపి 20లక్షల రూపాయల నిధులను మంజూరు చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు బోస్‌కు కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్రా పురం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పిల్లి సూర్య ప్రకాష్, కందులపాలెం యువ నాయకులు వైట్ల హరికృష్ణ, రామచంద్రాపురం మున్సిపల్ ఛైర్పర్సన్ గాధంశెట్టి శ్రీదేవి, ఎంపీపీ అంబటి భవాని, జడ్పీటీసీ మేర్నీడి వేంకటేశ్వర రావు, ఎంపీటీసీ గుత్తుల అచ్యుతవేణి శ్రీనివాస్, సర్పంచ్ పెంకే కృష్ణ వేణి,ఉప సర్పంచ్ వెంటపల్లి రామకృష్ణ, వైఎస్ఆర్సీపీ కార్యకర్తలు, సీనియర్ నాయకులు, వైట్ల హరికిషన్ ఫాలోవర్స్, గ్రామ పెద్దలు మరియు స్థానికులు పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయుడు లతేంద్ర వర్మ : ఎంఎల్ఏ దేవ



**రాజోలు, విశ్వం వాయిస్ న్యూస్:** సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్ మౌలిక వసతులతో ఆధునికీకరించిన ముదునూరి అక్కిరాజు మెమో రియల్ ట్రస్ట్ అధ్యక్షులు ముదునూరి లతేంద్ర వర్మ ఆదర్శప్రాయుడని రాజోలు ఎంఎల్ఏ దేవ వరప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం రాజోలు మండలంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల సమీకృత వసతి గృహం విద్యార్థుల సౌకర్యార్థం విద్యార్దులకు ముదునూరి అక్కి రాజు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సుమారు రూ.11లక్షల వ్యయంతో వసతి గృహంలోని రూమ్‌లు, మరుగు దొడ్డులు, కారిడార్ అధునికీకరణ పనులు చేపట్టారు. వాటిని ఎంఎల్ఏ చేతుల మీదుగా ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ దేవ వరప్రసా ద్ మాట్లాడుతూ మంచి మనసు కలిగిన వారు మాత్రమే ఎటువంటి పనులు చేసేందుకు ముందుకు వస్తారన్నారు. రూ.కోట్లు ఉన్నా సాయం చేయాలని ధృక్పథం లేని వారు ఉన్నటువంటి నేటి సమాజంలో లతేంద్రవర్మ లాంటి వ్యక్తులు చాలా అరుదుగా ఉంటార న్నారు. ట్రస్ట్ ద్వారా చేస్తున్న సేవలపై హర్షం వ్యక్తం చేశారు. నెల రోజుల క్రితం హాస్టల్‌లోని ఫ్లోరింగ్, మరుగుదొడ్లు సక్రమంగా లేవని తమ దృష్టికి తీసుకురావడంతో అక్కిరాజు చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు స్పందించి వాటిని ఆధునికీకరణ చేస్తానని హామీ ఇచ్చారన్నారు. లతేంద్ర వర్మ మాట తప్పకుండా అన్న మాట కంటే అత్యధికంగా నిధులు వెచ్చించి వసతి గృహం మరమ్మతులు చేపట్టడం హర్షణీ యమ న్నారు. అనంతరం దుశ్శాలువాతో లతేంద్రవర్మ ను సత్కరించారు. ట్రస్ట్ ద్వారా భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు మరిన్ని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డెల్టా ఛైర్మన్ గుబ్బల శ్రీనువాస్, కాశిన రామకృష్ణ, గెడ్డం బాల శేఖర్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## అంతర్వేది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి



**సఖినేటిపల్లి, విశ్వం వాయిస్ న్యూస్:** ఫిబ్రవరి 4 నుండి 13వరకు అంతర్వేది గ్రామంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి తిరు కళ్యాణ ఉత్సవాలను భక్తులకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా అత్యంత ఘనంగా అధికారులు సమన్వ యంతో నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి జిల్లా స్థాయి అధికారులను ఆదేశించారు. మంగళవారం అంతర్వేది దేవాలయ పరిసర ప్రాంతాలు పరిశీలించి అనంతరం అతిథిగహం నందు జిల్లాస్థాయి అధికారులు ఎంపీడీవోలు, తాసి ల్దార్లతో ఉత్సవ ఏర్పాట్లు సన్నద్ధతపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా పూర్తిస్థాయిలో అన్ని ఏర్పాట్లు పటిష్టం చేయాలని ఆదేశించారు. ఉత్సవాల ఆరు సెక్టార్లను దైవ దర్శనం కళ్యాణో త్సవం చక్రస్నానం తెప్పోత్సవం చక్రస్నానం అధికారులతో నియమించడం జరిగిందన్నారు. దేవాలయ ప్రాంతం బీచు బోటు పార్కింగ్ తదితర ప్రాంతాలను భక్తులు సులభతరంగా గుర్తించేందుకు పంచాయతీరాజ్ విభాగం వారు సైన్ బోర్డులు దేవాలయ ప్రాంగణం నందు లైట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.దేవస్థానము నందు ప్రధాన కమాండ్ కంట్రోల్ రూమ్ బీచ్ వద్ద మినీ కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 21 శాఖల సిబ్బంది 24 / 7 పనిచేయడం జరుగుతుందని కమాండ్ కంట్రోల్ రూమ్ నందు అధికారుల సెల్ నెంబర్లు ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు. పార్కింగ్ బస్టాండు తదితర ప్రాంతాలు ఒక పద్ధతిలో ఉండే విధంగా పోలీస్ అధికారులు పంచాయతీ అధికారులు పూర్తి సమన్వయం వహించాలన్నారు. జిల్లా రవాణా అధికారి ఉత్సవాలకు వచ్చే యాత్రికుల వాహనాలు ఓవర్ లోడ్ లేకుండా ఎప్పటికప్పుడు పరివేక్షించాలని ఆదేశించారు.ఆర్డబ్ల్యూఎస్ అధికారులు తాగునీటి ఏర్పాట్లు మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయాలన్నారు.జిల్లా పంచాయతీ అధికారి జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఏపీ డి దేవస్థాన పరిసర ప్రాంతాలలో పారిశుద్ధ్యం వ్యవస్థను పర్యవేక్షించాలని ఆదేశించారు.

## ప్రతిరోజు టైమ్‌కి అంగన్వాడీ కేంద్రంకి హాజరువుతారు

- పిల్లలకి, గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారం సక్రమంగా అందిస్తారు
- ఒక్కరోజు లేట్ అయినంత మాత్రాన లేనిపోని నిందలా?
- కావాలనే ఈ ఆరోపణలు అన్ని..
- సి..నెంబర్ 236 పరిధిలో పిల్లల తల్లులు ఆవేదన



**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లవరం మండలం కోమరిగిరిపట్నం శివారు వెంకన్న చెరువు గట్టు సీరియల్ నెంబర్ 236 అంగన్వాడీ కేంద్రం పై వచ్చిన ఆరోపణలు తప్పు అని స్థానిక గ్రామస్తులు బహిరంగంగానే ఆరోపించారు.మంగళవారం సోషల్ మీడియాలో వచ్చిన వార్త ప్రకారం లేట్ గా రావడం నిజమే అని, లేట్ గా రావడానికి కారణం ఏమిటి అంటే ఆయా తండ్రి కి ఆరోగ్యం బాగోకపోవడం వల్ల ఆయా ఒక గంట పర్మిషన్ తీసుకుని రాకకపో వడం వల్ల తాను పిల్లలని తీసుకురావడానికి లేట్ అయింది అని, ఆటో దిగి కేంద్రం కి రావాలన్న చాలా టైమ్ పడుతుంది అని ఏది ఏమైనా ప్రతి రోజు టైమ్ కి వస్తున్నాను అని టీచర్ ఆవేదన వ్యక్తం చేసారు. ఇదే విషయం పై పిల్లలు తల్లులను వివరణ కోరగా టీచర్ ప్రతిరోజు టైమ్ కి వస్తారు అని అన్ని విషయాలు లో బాగానే ఉంటారు అని అన్నరు. పిల్లలని ఎప్పుడు కొట్టరని అన్నారు.ఉదయం 9 నుండి 4 గంటల వరకు స్కూల్ లోనే ఉంటారని అన్నారు.పిల్లలకి మెనూ ప్రకారమే ఫీడింగ్ వండి పెడుతున్నారు అని,గర్భిణీ లకు, బాలింతలకు 6 నుండి 3 వరకు, 3 నుండి 6 వరకు పోస్టిక ఆహారం



అందిస్తున్నారని గ్రామ సర్పంచ్ రాకాపు విజయలక్ష్మి సమక్షంలో గ్రామస్తులు, అంగన్వాడీ టీచర్ ఆయా తెలియచేసారు.అలాగే 20 సంవత్సరాలు నుండి ఇక్కడ చేస్తున్నారని ఇలా ఎప్పుడు జరగలేదు అని కావాలనే ఇవన్నీ చేస్తున్నారు అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేసారు.

## అరటి ధర ఆశాజనకం

**ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్:** ఆరుగాలం శ్రమించి పంటలు బాగా పండి దిగుబడి బాగా పచ్చి మంచి ధర పలికితే అంతకంటే రైతుకు ఆనందం ఉండదు. కాని వ్యాపారుల మాయాజాలంతో మంచి ధర పలికితే దిగుబడి ఉండదు, దిగుబడి ఉంటే ధర లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. దీంతో చేసేదేమీ లేక అయినకాడికి అమ్ముకుని నష్టాల ఊబిలో కూరుకుపోతున్నాడు. అన్నదాత కౌలు రైతుల పరిస్థితి అయితే మరి దయనీయంగా మారుతోంది. మళ్లీ పెట్టుబడి పెట్టాలంటే అప్పు దొరక్క అవస్థలు పడి చివరకు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ప్రస్తుతం అరటి రైతుల పరిస్థితి ఇలాగే ఉంది. అరటి గెలలకు గిట్టుబాటు ధరలుమొన్నటివరకు అరటి గల 50 రూపాయలు కంటే ధర దిగజారడంతో నష్టాల ఊబిలో ఉన్న రైతులు గత వారం రోజుల నుండి ఆరు గెలలు రూ.800 నుంచి రూ.1800 వరకు ధర పలికి ధర ఆశాజనకంగా ఉండడంతో రైతులు కాస్త ఊపిరి పీల్చుకున్నారు.



## ఆస్పత్రి రోగికి ముదునూరి ఆర్థిక సహాయం

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం అన్నవరం గ్రామనికి చెందిన ఒకప్పటి వాలంటీర్ దుంపల జయ గంగరాజు అత్త మరియమ్మకు ముదునూరి మురళీ కృష్ణంరాజు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముదునూరి మురళీకృష్ణం రాజు రూ. 5,000 ల నగదు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆమె పిఠాపురం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకొని ఆస్పత్రికి వెళ్లి ఆమెను పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమెకు ఇతోధిక ఆర్థిక సహాయాన్ని అందించాలని తలంచి ఆర్థిక చేయూత నిచ్చారు. ఈ కార్యక్ర మంలో ముదునూరి వెంట అన్నవరం ఉప సర్పంచ్ బొబ్బిలి వెంకన్నబాబు తదితరులు ఉన్నారు.



## భాజపా జెండా ఏర్పాటుకు శ్రీకారం

**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఏలేశ్వరం రూరల్ మండలం రమణయ్యపేట గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల రూరల్ అధ్యక్షుడు నీలి సురేష్ ఆధ్వర్యంలో జెండా దిమ్మ నిర్మాణం చేయడం జరిగింది. యువ మోర్చా అధ్యక్షుడు గరికి నాగు నిర్మాణం చేయగా ఈ యొక్క కార్యక్రమంలో రూరల్ మండల పూర్వ అధ్యక్షుడు కూరాకుల రాజా మాట్లాడుతూ ఈ గ్రామ జండాదిమ్మతో కలిపి రూరల్ మండలం మొత్తం జెండా దిమ్మల నిర్మాణం చేయడం జరిగింది. అని కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ నాకు అప్పజెప్పిన బాధ్యత పూర్తి చేశానని నేడు భారత దేశానికి చేస్తున్న సేవకుగాను రాజా మాట్లాడుతూ పార్టీకి నేను రుణపడి ఉంటాను అని రాజా తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ నాయకులు ఇరు. మునీశ్వరరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు






## ఎంఈఓకు మొరపెట్టుకున్న ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్స్

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రైవేటు పాఠశాలల్లో ఫారం1 ఆన్లైన్ నమోదు చేసే కార్యక్రమాన్ని 20 రోజులు పాటు వాయిదా వేయాలని కోరుతూ శంఖవరం మండలం ప్రైవేట్ స్కూల్స్ కరస్పాండెంట్స్ యూనియన్ ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం ప్రైవేట్ స్కూల్స్ కరస్పాండెంట్స్ యూనియన్ సభ్యులు అందరూ ఏకమై అధ్యక్షుడు కోసూరి కృష్ణవర్మ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో విద్యాశాఖ అధికారి సూరి శెట్టి వెంకటరమణను సోమవారం కలిసారు. తమ ప్రయివేటు విద్యా సంస్థల ఇబ్బందులను ఆయనకు వివరించారు. అనంతరం వినతిపత్రం సమర్పించారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఒకటవ తరగతి చదువుతున్న విద్యార్థులకు 25 శాతం సీట్లను ఉచితంగా ఇవ్వాలని, ఆ మేరకు విద్యార్థినులను జూన్ నెలలోనే ఎంపిక చేసి పాఠశాలలకు ప్రభుత్వం పంపించిందని, వీరి వివరాలను అంతర్జాలంలో నమోదుకు మరో 20 రోజులు పాటు వ్యవధి అదనంగా కావాలని, ప్రస్తుతం విద్యార్థులకు పరీక్షలను నిర్వహిస్తున్నందున ఈ వెసులుబాటు కల్పించాలని, గత మూడు సంవత్సరాలుగా ఈ 25 శాతం ఉచిత విద్యకు సంబంధించిన విద్యార్థుల సొమ్ములను ఇటు తల్లిదండ్రులు గాని, అటు ప్రభుత్వం గాని చెల్లించడం లేదని, ఈ నదార్తు చెల్లింపుల విషయమై మా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల తరఫున ఇప్పటికే న్యాయస్థానంలో వ్యాజ్యం నడుస్తోందని, ఇంకా తీర్పు వెలువడాల్సి ఉందని ఈ విషయాలను మా తరఫున ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాలని మండల విద్యా శాఖాధికారిని అభ్యర్థించారు. దీనికి సానుకూలంగా ప్రతిస్పందించిన సూరిశెట్టి వెంకట రమణ మీ సమస్యలను జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్స్ కోలా చంద్రరావు, సయ్యద్ హుస్సేన్, సకిరెడ్డి గోవిందు, సూర్య, యండమూరి బుజ్జి, శివకుమార్, అడపా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బిక్కిన రాకతో జిల్లా బిజెపి మరింత బలోపేతం

### ఉమ్మిడి వెంకట్రావు



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** బిక్కిన విశ్వేశ్వరరావు రాకతో కాకినాడ జిల్లాలో భారతీయ జనతా పార్టీ మరింత బలోపేతం కాగలదని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఉమ్మిడి వెంకట్రావు ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానిక షిరిడినగర్లో పార్టీ కార్యాలయంలో బిజెపి మీడియా సమావేశాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వెంకట్రావు మీడియా విశ్వం వాయిస్ న్యూస్ రిపోర్టర్ తో మాట్లాడుతూ జిల్లాలో బలమైన సామాజిక వర్గం ఉన్న బిక్కిన విశ్వేశ్వరరావు జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా ఎన్నిక కావడం హర్ష నియం అన్నారు. ఇప్పటికే ప్రతిపాడు నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో బూత్ లెవెల్ కమిటీలు వేయడం జరిగిందన్నారు. ఇప్పటికే గ్రామాలలో బిజెపి బలపడుతుందని నూతనంగా ఎన్నికైన విశ్వేశ్వరరావు రాకతో మరింతగా బిజెపి క్యాడర్ బలపడుతుందన్నారు. అయితే స్థానిక బిజెపి నాయకులు ఉమ్మిడి వెంకట్రావు సారథ్యంలో నూతనంగా ఎన్నికైన జిల్లా బిజెపి అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పార్టీ బలపడేందుకు కార్యకర్తలంతా క్రియాశీలకంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షుని కలిసిన వారిలో ఉమ్మిడి వెంకట్రావు తో పాటు బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ కర్రి ధర్మరాజు, హరే రామ్, ప్రతిపాడు మండల అధ్యక్షుడు ఊటా వీరబాబు, బూత్ అధ్యక్షుడు వీర వెంకట సత్యనారాయణ, బ్రహ్మాజీ, వెంకన్న, నాని పల్లి శ్రీనివాస్, గోపి, దొడ్డిపట్ల సుబ్బరాజు, ప్రత్తిపాడు మండల బిజెపి నాయకులు గోపుఅబ్బులు, గుద్దటి వెంకటరమణ, కదారి నాగేశ్వరరావు, గొల్లగాని వీరబాబు, రమణ, నాగేశ్వరరావు, భాస్కరరావు, సూర్య నారాయణ, సతీష్, కృష్ణబాబు, ఆనంద్ తదితరులు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

## వర్గీకరణకు వ్యతిరేకంగా ఉద్యమించాలి



**కోటనందూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** ఎస్సి వర్గీకరణకు వ్యతిరేకంగా ఉద్యమించాలని మాలమహానాడు అధ్యక్షులు, సుప్రీం కోర్ట్ న్యాయవాది వడ్లమూరి కృష్ణస్వరూప్ పిలుపునిచ్చారు. మండలంలోని అల్లిపూడిలో ఏర్పాటు చేసిన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. తొలుత మాలమహానాడు జాతీయ అధ్యక్షులు వివిఎల్.రాజుతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలకు, రాజ్యాంగం స్ఫూర్తికి వ్యతిరేకంగా దళితుల మధ్య చిచ్చుపెట్టేలా వర్గీకరణకు కుట్రలు సాగుతున్నాయని అన్నారు. అగ్రకుల దోపిడీ, మనువాద రాజకీయ పార్టీలు పూనుకున్నాయని ఆరోపించారు. రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్‌లను రద్దు చేయడానికి కుట్రలు జరుగుతున్నాయని అన్నారు.

## నగరంలో క్లాప్ వాహనాలు నడిపించాలి

**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** నగరంలో క్లాప్ వాహనాలను నడిపించేలా చర్యలు తీసుకోవాలని కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ క్లాప్ వాహన డ్రైవర్స్ యూనియన్ నాయకులు కోరారు. పిజిఆర్ఎస్ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సిఐటియు ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నగర కో కన్వీనర్ పలివెల వీరబాబు మాట్లాడుతూ నగరంలో 105 క్లాప్ వాహనాల ద్వారా ప్రతి నిత్యం తడిచెత్త పొడిచెత్త సేకరించడం జరుగుతుందన్నారు. గత 20 రోజులుగా సిఎన్‌జి. వాహనాలు 75 నిలిచి పోయాయన్నారు. 34 పెట్రోల్ వాహనాలకు గాను కేవలం 15 మాత్రమే పని చేస్తున్నాయని అన్నారు. తక్షణమే క్లాప్ వాహనాలు అన్నీ పనిచేసే విధంగా, డ్రైవర్స్ ఉద్యోగ భద్రత ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై డిఆర్ఓ వెంకట్రావు స్పందిస్తూ గ్రీవెన్స్ లో ఉన్న నగర పాలక సంస్థ అధికారులను పిలిచి తక్షణమే బకాయి జీతాలు చెల్లించే విధంగా కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో క్లాప్ డ్రైవర్స్ సంఘం సభ్యులు టి.గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించండి.. ప్రాణాలు కాపాడుకోండి..

**- ర్యాలీలో స్వయంగా పాల్గొని స్ఫూర్తి నింపిన జిల్లా ఎస్పీ..**



**కాకినాడ క్రైమ్, విశ్వం వాయిస్ న్యూస్ :** వాహనదారులు ప్రయాణ సమయంలో శిరస్త్రాణం తప్పనిసరిగా ధరించి తమ ప్రాణాలు కాపాడుకోవాలని జిల్లా ఎస్పీ గరికిపాటి బిందుమాధవ్ పిలుపునిచ్చారు. రోడ్డు భద్రత మాసోత్సవాలు కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఎస్పీ జి.బిందు మాధవ్ హెల్మెట్ ర్యాలీని జిల్లా పోలీస్ కార్యాలయంలో జెండా ఊపి ప్రారంభించి స్వయంగా వాహనం నడిపి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహన దారులకు హెల్మెట్ ఉండడం వల్ల ప్రాణాలు కాపాడుకోవచ్చని, హెల్మెట్ యొక్క ఆవశ్యకత తెలియజేశారు. ఈ ర్యాలీ జిల్లా కార్యాలయం నుండి ప్రారంభమై భానుగుడి జంక్షన్, మెయిన్ రోడ్డు మీదుగా మసీద్ సెంటర్, బాలాజీ చెరువు సెంటర్, జెడ్పి జంక్షన్, నూకాలమ్మ తల్లి గుడి, భానుగుడి జంక్షన్ నుండి జిల్లా కార్యాలయమునకు చేరుకుంది. ఈ ర్యాలీలో కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్, జిల్లా ట్రాన్స్పోర్ట్ కమిషనర్ శ్రీధర్ ఒకే వాహనంపై హెల్మెట్ ధరించి ప్రయాణించారు. ఈ ర్యాలీలో కాకినాడ ఎస్డిపిఓ మనీష్ దేవరాజ్ పాటిల్ పాల్గొన్నారు. ఈ ర్యాలీకి ట్రాఫిక్ 1 ఇన్స్పెక్టర్ రమేష్, ట్రాఫిక్ 2 ఇన్స్పెక్టర్ రామారావు మరియు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ హరినాథ్ సారథ్యం వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాంతి భద్రతల సిబ్బంది, పోలీస్ ట్రాఫిక్ సిబ్బంది, ఎన్ హెచ్ ఎ ఐ సిబ్బంది, మహిళా రక్షక్, డాక్టర్లు, లారీ డ్రైవర్లు క్లీనర్లు మరియు ద్విచక్ర వాహనదారులు సుమారు 400 మంది ర్యాలీలో పాల్గొన్నారు.

## ఏలేశ్వరంతాసిల్దార్ కార్యాలయం వద్ద గిరిజనులు నిరసన




**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** సాగులో ఉన్న గిరిజనుల కొండపోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, హైకోర్టు ఆర్డర్ ఇచ్చిన విషయాన్ని చెప్పుకుందాం అనివెళ్లిన గిరిజనులకు ఏలేశ్వరం మండల తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం అధికారులు ఎవ్వరూ లేనందున దిక్కులేని పరిస్థితిలో సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రానాయకత్వంలో ఏలేశ్వరం మండలం గిరిజనులు. కార్యాలయం వద్ద నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా లైబ్రేషన్ వినోద్ మిశ్రా పార్టీ ఆర్మీజింగ్ కార్యదర్శి కోసిరెడ్డి గణేశ్వర రావు మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా. ఏలేశ్వరం మండలం జె.అన్నవరం గ్రామ కొండ కమ్మరి కులానికి చెందిన 60 మంది ఎస్టీలు. మర్రివీడు పంచాయతీ పరిమితడక గ్రామ కొండ దొర కులం కుచెందిన ఎస్టీలు 90 మంది. కలిసి మండల సరిహద్దులో గల. అడ్డతీగల మండలం 59 కొత్తూరు పాడు గ్రామ పరిధి రాజవంమంగి అటవీ రేంజ్ లో కొండపోడు భూమి ఒక్కొక్క కుటుంబం 3 ఎకరాలు. లేక 4 ఎకరాలు చొప్పున సాగు చేసుకుంటూ జీడి మామిడి తోటవేసుకుని జీవిస్తున్నారన్నారు. రంపచోడవరం. పెద్దాపురం. అధికారుల వద్దకు పలుమార్లు తిరిగి చివరకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయస్థానాన్ని ఆశ్రయించగా గిరిజనులకు పట్టాలు ఇవ్వాలని WP.NO. 34981. OF 2022.లో Dated. 26-10-2024. ఆర్డర్ ఇచ్చినప్పటికీ కాలయాపన చేస్తూ పెద్దాపురంలో ఆర్డీవో లేనందున. తిరిగి ఏలేశ్వరం ఎమ్మార్వో ని కలవమని పెద్దాపురం ఆర్ డి ఓ ఆఫీస్ ఏవో పంపించగా తేదీ. 27-1-2025.. సోమవారం. 2. గంటల 30 నిమిషాల సమయంలో ఏలేశ్వరం మండల్ తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ గాని డిప్యూటీ తాసిల్దార్ గాని .బి. గుమస్తా గాని సి.గుమస్తా గాని. ఎవ్వరు ఆఫీసు నందు లేరు. అటెండర్ మాత్రం గేట్ వద్ద కూర్చుని ఉన్నాడు. వారికి విషయం చెప్పడం జరిగింది. నిరుత్సాహంతో అన్నవరం. పరిం తడక గ్రామాల గిరిజనులు కన్నీళ్లు పెట్టుకుని మా బ్రతుకులు ఆఫీసుల చుట్టూ తిరగడమేనా అంటూ సోమవారం రోజు స్పందన రోజు కూడా ఎవరు లేనందున ఆవేదన వ్యక్తం చేశారు. కావున గిరిజనుల కొండపోడు భూముల. రిపోర్టును పెద్దాపురం ఆర్డిఓ ఆఫీస్ కి పంపకుండా రంపచోడవరం పిఓ ఆఫీస్ కి పంపడం వల్ల మా సమస్య మొదలుకొచ్చింది. ఈ విషయాన్ని మళ్లీ మేము హైకోర్టు న్యాయస్థానాన్ని ఆశ్రయించి అధికారులపై కోర్టు ధిక్కరణ కేసుగా నమోదు చేయాలని గిరిజనులు నిర్ణయించుకుని ఏలేశ్వరం మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు, నాగులపల్లి అర్జునుడు మాడెం బాబురావు, తీగల రాజారావు, బలువు చెన్నయ్య, జిగటాపు రాజబాబు, పినపర్తి రాంబాబు, చింత దేవి వెదురుపల్లి ప్రభ తీగల వీరబాబు, గడపలమంగా డోర్ వెంకన్న బాబు, చింత వెంకయ్యమ్మ రేపల్లె పేరంటాలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

## నేరాల కట్టడికి సమర్ధవంతంగా పని చేయాలి

**- జిల్లా ఎస్పీ**



**కాకినాడ క్రైమ్, విశ్వం వాయిస్ న్యూస్ :** జిల్లాలో నేరాల కట్టడికి పోలీసు అధికారులు సమర్ధవంతంగా పని చేయాలని జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ ఆదేశించారు. జిల్లా నేర సమీక్ష సమావేశం మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఫిర్యాదులపై వేగంవంతంగా స్పందించాలన్నారు. ముఖ్య పోలీసు అధికారుల ఫోన్ నంబర్లు బహిరంగ ప్రదేశాల్లో, అన్ని విద్యా, వైద్య, ఇతర కార్యాలయముల వద్ద ప్రదర్శించాలన్నారు. అన్ని వ్యాపార, విద్యా, వైద్య, ప్రార్థన, బహిరంగ స్థలాల్లో విధిగా సీసీ కెమెరాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కనీసం 20 రోజులు డేటా నిల్వ ఉండేలా చూడాలన్నారు. కాకినాడ, పెద్దాపురం సబ్ డివిజన్‌లో దీర్ఘకాలంగా ఉన్న పెండింగ్ కేసులు సత్వరం పరిష్కరించాలని ఆదేశించారు. పోలీసుస్టేషన్ల వారీగా కేసుల పెండింగ్‌కు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మైనర్లు, మహిళల మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. లాంగ్ పెండింగ్, గ్రేవ్, కేసులపై దృష్టిసారించాలన్నారు. రౌడీషీటర్లు, సస్పెక్టులు, పాత నేరస్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. దొంగతనం కేసులపై సబ్ డివిజన్ల వారీగా పోలీసు బృందాలను ఏర్పాటు చేసి కేసులను చేధించాలన్నారు. దొంగతనం జరిగిన కేసులలో రికవరీ శాతం పెంచి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ అన్నారు. జిల్లాలో గంజాయి మాదక ద్రవ్యాల అక్రమ రవాణా జరిగితే ఉపేక్షించేది లేదని తీవ్రంగా హెచ్చరించారు. డ్రగ్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించడంలో మరిన్ని చర్యలు చేపట్టాలి అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా సంబంధిత శాఖల సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పోలీసుస్టేషన్ల పరిధులలో రహదారి భద్రతా నియమాల బ్యానర్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ పరిపాలన ఎం.జె.వి భాస్కరరావు, అడిషనల్ ఎస్పీ ఏఆర్ శ్రీనివాసరావు, ట్రైనీ ఏఎస్పీ సుస్మిత, కాకినాడ ఎస్డిపిఓ మనీష్ దేవరాజ్ పాటిల్, పెద్దాపురం ఎస్.డి.పి.ఓ శ్రీహరి రాజు సర్కిల్ ఇన్స్పెక్టర్లు, స్టేషన్ హౌస్ అధికారులు, డీసీఆర్బీ, ఐటీ కోర్, సిఐలు మరియు ఎస్సైలు హాజరయ్యారు.

## ఉప్పాడలో పెట్రోల్ దొంగలు



**యు.కొత్తపల్లి (కాకినాడ), విశ్వం వాయిస్ న్యూస్ :** ఉప్పాడ గ్రామంలో చిల్లర దొంగలు పేట్రేగిపోతున్నారు. ఇళ్ల వద్ద వాహనాలు నిలుపుదల చేసే పెట్రోలు, ద్విచక్ర వాహన సామాగ్రిని దోచుకుపోతున్నారు ఉప్పాడ పంచాయతీ పరిధిలో ఉన్న సూరాడ పేట గ్రామంలో మంగళవారం తెల్లవారుజామున మైలపల్లి కృపారావు, పరమళ్ళ అప్పలరాజు, గోసల యేసేబు, గేదెల వైకుంఠం, నేమాల గోపి లు వారి ఇంటి వద్ద ద్విచక్ర వాహనాలను రోజులాగే నిలుపుదల చేశారు. సంక్రాంతి పండగ నుండి గుర్తుతెలియని వ్యక్తులు పెట్రోల్ ను దొంగలించుకుపోతున్నారని తెలిపారు. ఒక గ్లామర్ ద్విచక్ర వాహనానికైతే డూమ్, లైట్ దొంగలించారని చెప్పారు. ఉప్పాడ గ్రామంలో ఆకతాయిలు ఎక్కువయ్యారని పోలీసులు దృష్టి సారించాలని, రాత్రి సమయాలలో పోలీసుల పహారా ఏర్పాటు చేస్తే చిల్లర దొంగలను అదుపు చేయవచ్చని స్థానికులు కోరుతున్నారు.

# కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యం లో రోగులకు రొట్టెలు, పాలు, పండ్లు పంపిణీ



**గోకవరం, విశ్వం వాయిస్ న్యూస్:** విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు చేపట్టిన ప్రజా సేవ కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. ఇందులో ముఖ్యంగా రోగులకు పండ్లు, పాలు, రోడ్డులు పంపిణీ కార్యక్రమం ఒకటి. సుమారుగా ఏడాది నుంచి గోకవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో గర్భిణీలు, అక్కడికి చికిత్స కోసం వచ్చే రోగులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా ప్రతి మంగళవారం పండ్లు, పాలు, రొట్టెలను కంబాల శ్రీనివాసరావు ఉచితంగా అందజేస్తున్నారు. ఈ మంగళవారం కూడా యధావిధిగా అయన సిబ్బంది రోగులకు పాలు, పండ్లు, రొట్టెలను అందజేశారు. తన సేవా కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతూనే ఉంటాయని, తన వద్దకు కష్టం అని వచ్చిన వారికి, లేదు అనకుండా సహాయం చేసి తిరిగి పంపిస్తున్నానని, కంబాల శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు మామిడి అయ్యప్ప,ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, కట్టా కళ్యాణ్, డాక్టర్ వనజా, రామసేన సిబ్బంది వరలక్ష్మి, భారతి, సుదర్శన్, దుర్గ ప్రసాద్, అభి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశయన కులస్తులకు మద్యం షాపులు పొందే అవకాశం కల్పించాలి : లోడా అప్పారావు




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కూటమి ప్రభుత్వం గీత కులాలకు మద్యం దుకాణాలు కేటాయించే విషయంలో శ్రీ శయన కులస్తులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆంధ్రప్రదేశ్ శ్రీ శయన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోడా అప్పారావు ఆవేదన వ్యక్తంచేశారు.1996లో జారీ చేసిన 31 జీవో ప్రకారం శ్రీ శయన (శెగిడి)గా తామంతా కుల ధృవీకరణ పత్రాలు పొందుతున్నామని, అయితే కూటమి ప్రభుత్వం జారీ చేసిన 13/2025 జీవో ప్రకారం శ్రీశయన వేరు,శెగిడి కులం వేరుగా కుల ధృవీకరణ పత్రాలు పొందినవారే మద్యం షాపులు పొందడానికి అర్హులని ఎక్సైజ్ అధికారులు ఆంక్షలు విధించడంతో శ్రీశయన కులస్తులు మద్యం దుకాణాలు పొందడానికి అవకాశం లేకుండా పోయిందని వాపోయారు. ఏ లూరు జిల్లాల్లో 50 వేలమంది శ్రీశయన కులస్తులు నివసిస్తున్నా కనీసం ఒక్క మద్యం షాపు కేటాయించక పోవడం దారుణమని వాపోయారు.ప్రభుత్వం పునః పరిశీలన చేసి ప్రస్తుతం తాము పొందుతున్న శ్రీశయన (శెగిడి)కుల ధృవీకరణ పత్రాల ప్రకారం మద్యం దుకాణాలు కేటాయించాలని లోడా అప్పారావు విజ్ఞప్తి చేశారు.



# ప్రజలను నమ్మించి వంచించిన చంద్రబాబు

**అత్తిలి, విశ్వం వాయిస్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల వేళ ప్రజలకు అనేక హామీలను ఇచ్చి, నమ్మించి ఓట్లు దండుకుని అధికార పీఠం ఎక్కి, ఇప్పుడు హామీలను అమలు చేయడం సాధ్యం కావడం లేదని దొంగ సాకులుతో రాష్ట్ర ప్రజల్ని అత్యంత దారుణంగా మోసం చేస్తున్నారు అని వైసిపి దివ్యాంగ విభాగం పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు బుడితి సుజన్ కుమార్ దుయ్యబట్టారు.ప్రజల్ని నమ్మించి వంచించడంలో చంద్రబాబు మార్క్ రాజకీయంతో మరోసారి సఫలీకృతం అ య్యారని అని అన్నారు. అధికార పీఠం ఎక్కిన వెంటనే దివ్యాంగుల ఫించన్లు పెంచే శామని గొప్పలు చెప్పుకుని, ఇప్పుడు దివ్యాంగుల ఫించన్లు ఏరివేతే లక్ష్యంగా వెరిఫికేషన్ పేరుతో నానా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2019లో తెలుగుదేశం అధికారం దిగిపోయే ముందు రాష్ట్ర ఖజానా అంతా ఖాళీ చేసేశారని, అదే సమయంలో భయంకరమైన కరోనా వైరస్ ప్రపంచాన్ని అతలాకుతలం చేస్తున్న జగన్మోహన్ రెడ్డి వాలంటీర్ల వ్యవస్థతో సమర్ధవంతంగా ప్రజలకు అవసరమైన అన్ని సదుపాయాలు వైద్యం, నిత్యావసరాలు మొదలైనవి అన్ని ఎటువంటి



- వైసిపి దివ్యాంగ విభాగం జిల్లా అధ్యక్షులు బుడితి సుజన్

ఆటంకం లేకుండా అందించడమే కాకుండా, అటువంటి క్లిష్ట పరిస్థితుల్లో సైతం ఇచ్చిన హామీల మేరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని నిర్విఘ్నంగా ప్రజలకు అందించారని గుర్తు చేశారు. జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో రాష్ట్రంలో సంక్షేమ పథకాలు జాతర కొనసాగిస్తూనే మరోవైపు రాష్ట్ర అభివృద్ధి చేస్తు మెడికల్ కాలేజీలు, పోర్టులు, పవర్ ప్రాజెక్ట్ లతో అన్నీ కూడా అత్యంత సమర్ధవంతంగా ప్రభుత్వాన్ని నడిపించారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో చేసిన అప్పుల్లో అధిక శాతం రాష్ట్ర ప్రజలకు పథకాలు రూపంలో అందించారని, మరి కూటమి ప్రభుత్వం గద్దెనెక్కి ఆరునెలల కాలంలో లక్షల కోట్ల రూపాయల అప్పులు చేశారని, మరి ఆ డబ్బు ఎవరి ఖాతాల్లో జమ అవుతున్నాయో ప్రజలు గ్రహిస్తున్నారని అన్నారు.ఇచ్చిన హామీలను అమలు చేయడం సాధ్యం కాదని కూటమి నేతలకు ముందే తెలుసునని, అయినా కనీస పాపభీతి లేకుండా నోటికొచ్చిన హామీలను గుప్పించి పకడ్బందీగా ప్రజల్ని బుట్టలో వేసుకున్నారని అన్నారు.

కూటమి పాలనలో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారు అని, ముఖ్యంగా విద్యార్థులు, అనారోగ్యంతో వైద్యం కోసం ఎదురు చూస్తున్నా అభాగ్యులు దారుణంగా మోసపోయారని, గ్రామ వాలంటీర్లుకు పదివేల రూపాయలు జీతం పెంచుతామని హామీ ఇచ్చి వారిని మోసం చేయడమే గాక నిర్దాక్షిణ్యంగా విధులు నుండి తొలగించారని అన్నారు. కూటమి ప్రభుత్వం సంవత్సర కాలం పరిపాలన పూర్తి కాకముందే ప్రజల్ని ఇంత దారుణంగా మోసం చేస్తే, రానున్న రోజుల్లో ప్రజలు మరింత గడ్డు పరిస్థితిని ఎదుర్కోవలసి వస్తుందేమో అని ఆందోళన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలకు ప్రజలే తగిన రీతిలో గుణపాఠం చెబుతారని సుజన్ కుమార్ అన్నారు.


## అరుణ్ ఐస్ క్రీమ్స్ గోవిందపూర్ ఫెసిలిటిలో

# కొత్త ఉత్పత్తి మైలురాయి సాధించింది

**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్:** హాట్సన్ అగ్రో ప్రోడక్ట్ లిమిటెడ్ యొక్క ఐస్ క్రీమ్స్ బ్రాండ్ అయిన అరుణ్ ఐస్ క్రీమ్స్, గోవిందపూర్ ఫెసిలిటిలో రోజుకు 1.27 లక్షల కిలోల ఐస్ క్రీమ్స్ ఉత్పత్తి చేస్తూ ఒక ముఖ్యమైన మైలురాయిని సాధించింది. పెరుగుతున్న వినియోగదారుల డిమాండ్‌ను తీర్చడంలో కంపెనీ నిబద్ధతను ఇది ప్రతిబింబిస్తుంది. 2022లో స్థాపించబడిన గోవిందపూర్ ప్లాంట్ 113 ఎకరాలను విస్తరించి ఉంది మరియు ఇది భారతదేశంలో అతిపెద్ద ఐస్ క్రీమ్ తయారీ యూనిట్‌గా గుర్తింపు పొందింది. ఈ ప్లాంట్ అత్యాధునిక రోబోటిక్ సాంకేతికతతో పాటు అదునాతన పరికరాలను కలిగి ఉంది, ఇవి విభిన్న రకాల ఐస్ క్రీమ్ ఉత్పత్తులను అధిక సామర్థ్యం, ఖచ్చితత్వం, నాణ్యతతో ఉత్పత్తి చేయడంలో సహాయపడతాయి. ఈ మైలురాయిని పురస్కరించుకుని, 2025 జనవరి 27న గోవిందపూర్ ఫెసిలిటిలో అరుణ్ ఐస్ క్రీమ్స్ "కిడ్స్ అడ్వెంచర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం" ను నిర్వ హించింది. 2025 జనవరి 20న ప్రారంభమైన ఈ కార్యక్రమం, పిల్లలకు








స్థిరత్వం మరియు ఐస్ క్రీమ్స్ తయారీపై అవగాహన కల్పించడం తోపాటు సంతోష కరమైన అనుభవాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. స్థిరత్వం పట్ల తమ నిబద్ధతను కొనసాగిస్తూ, గోవిందపూర్ పరిశ్రమలో పర్యావరణహిత కార్యక్రమాలు చేపట్టబడ్డాయి. వీటిలో వర్షపు నీటి సేకరణ వ్యవస్థలు, నీటిశుద్ధి మరియు రీసైక్లింగ్ ప్రక్రియలు, అలాగే సౌరశక్తి ఆధారిత శక్తి పరిష్కారాల వినియోగం ఉన్నాయి, ఇవి కార్యకలాపాల పర్యావరణ ప్రభావాన్ని తగ్గించడాన్ని లక్ష్యంగా పెట్టు కున్నాయి. హాట్సన్ అగ్రో ప్రోడక్ట్ లిమిటెడ్ ఛైర్మన్ పద్మశ్రీ ఆర్. జి. చంద్ర మోగన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ "ఈ ఉత్పత్తి మైలురాయిని చేరుకోవడం, మా కార్యకలాపాల్లో అధునాతన సాంకేతికత మరియు స్థిరత్వం పట్ల మాకు ఉన్న నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. గోవింద పూర్ ఫ్యాక్టరీ సౌకర్యం,బాధ్యతా యుతమైన అభివృద్ధి మరియు నాణ్యత హామీ పట్ల మా దృక్పథానికి ఒక సంకేతం. అలాగే "గోవిందపూర్ ఫ్యాక్ట రీలో కిడ్స్ అడ్వెంచర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌ను నిర్వహించడం ద్వారా, మా విజయగాథను పంచుకోవడంతో పాటు యువత మనసుల్లో విలువైన అనుభవాలను సృష్టించగలిగాము. భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించి, విద్య మరియు వినోదాన్ని కలిపి, పిల్లలను స్థిరత్వం మరియు ఐస్‌క్రీమ్ తయారీ ప్రపంచం గురించి ప్రేరేపించేందుకు మేము ఎదురు చూస్తు న్నాం." అన్నారు. అరుణ్ ఐస్ క్రీమ్స్, పర్యావరణ హితమైన పద్ధతులను పాటిస్తూ అధిక నాణ్యత గల ఉత్పత్తులను అందిం చడంపై దృష్టి సారించి, ఐస్ క్రీమ్ పరిశ్రమలో విశ్వసనీయమైన బ్రాండ్‌గా తన స్థానాన్ని మరింత బలపరుస్తుంది.

## కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్ ఇచ్చిన

# హామీలను నెరవేర్చండి

- ఆన్లైన్ ఆటో డ్రైవర్ల అందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించండి
- తాటిపాక మధు డిమాండ్
- ఆటోలకు అంటించి యూనియన్ స్టిక్కర్లు విడుదల

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** సిపిఐ పోరాటాల ఫలితంగా నేటి నుండి కూటమి ప్రభుత్వం ఇళ్ల స్థలాలు కేటాయింపులకు మార్గదర్శకాలు విడుదల చేసిందని ఈ నేపథ్యంలో రాజమండ్రిలో ఆన్లైన్ ఆటోడ్రైవులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఆన్లైన్ ఆటో డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు తాటిపాక మధు డిమాండ్ చేశారు. మంగళవారం ఉదయం స్థానిక అంబల్ల సూర్యారావు భవన్ లో ఆన్లైన్ రాపిడ్, ఓలా, ఒబర్ ఆటో డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ సమావేశం అధ్యక్షులు కే రామ చంద్రరావు అధ్యక్షతన జరిగింది. ఆటోలు కు అంటించే యూనియన్ స్టిక్కర్లను విడుదల చేసి అనంతరం అంటించారు. తాటిపాక మధు మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుండి ఆటో కార్మికులు బతుకు దెరువు కోసము పట్టణాలకు వచ్చారని విరందరకి ఒకచోటే రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు కేటాయించాలని మధు డిమాండ్ చేశారు పెట్రోల్ డీజిల్ ధరలు పెరగడం వల్ల ఆటో డ్రైవర్ల ఆదాయం తగ్గిపోతుందని కేంద్ర ప్రభుత్వం వెంటనే పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు



కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆటో డ్రైవర్లకు పిఎఫ్ ఈఎస్ఐ, పెన్షన్ తో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని ఇప్పటికీ ఆ హామీలు అమలు చేయడం లేదన్నారు ఆటో డ్రైవర్ల పిల్లలకు విద్య దీవెన మంజూరు చేస్తామని జీవో నెంబర్ 21 మరియు 31 రద్దు చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చి 7 నెలలు గడిచిన ఒక్క హామీలు కూడా అమలు చేయలేదన్నారు ఆటో డ్రైవర్ల అందరూ ఐక్యంగా ఉండి సమస్యలు పరిష్కారం చేసుకోవాలని మధు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్య దర్శి వి కొండలరావు, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ కే శ్రీనివాస్, ఏఐవైఎఫ్ సిటీ కార్యదర్శి పి త్రిమూర్తులు, యూనియన్ నాయకులు ఆర్ రవి, న్ శివ ,ఆర్ సురేష్ సైమాన్, పీటర్,కె విజయ, టి సంతోష్ కుమార్, గణేష్ , సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


# చంద్రబాబు పేరు చెబితే ఒక్క పథకమైనా గుర్తుకొస్తుందా

- హామీలు నిలబెట్టుకోకపోతే ప్రజాగ్రహం తప్పదు
- అన్నీ ఎడా పెడా పన్నుల రూపంలో దోచేసే కార్యక్రమాలే
- దావోస్ హంగామాలో ఒక్క రూపాయి కూడా ఎట్టుబడులు రాలేదు
- పేదలకు ఇళ్ళు జగనన్న చలవే .. సోకు మాత్రం చంద్రబాబుది
- ఆనాడు అమరావతిలో పేదలకు ఇళ్ళు వద్దన్న చంద్రబాబు
- మీడియా సమావేశంలో జక్కంపూడి రాజా ఘాటు వ్యాఖ్యలు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్** ఎన్నికల ముందు ఏవైతే హామీలు ఇచ్చారో వాటన్నింటిని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకోవాల్సిందేనని, లేనిపక్షంలో ప్రజాగ్రహానికి గురికాక తప్పదని వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు జక్కంపూడి రాజా హెచ్చరించారు. స్థానిక ప్రకాష్ నగర్ కార్తికేయ ఎనక్లేవ్ లోని జక్కంపూడి రాజా తన స్వగృహంలో మంగళవారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా జక్కంపూడి రాజా మాట్లాడుతూ చంద్రబాబు చెప్పే మాటలకూ చేసే పనులకు పొంతన ఉండదన్నారు. దివంగత నేత డా వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి పేరు చెబితే ఆరోగ్యశ్రీ, ఫీజు రీ ఇంబర్స్ మెంట్, ఉచిత విద్యుత్, పావలా వడ్డీకే మహిళలకు రుణాలు వంటివెన్నో గుర్తొస్తాయని, సుదీర్ఘకాలం సీఎంగా అనుభవం ఉందని చెప్పే చంద్రబాబు పేరు చెబితే ఒక్కటంటే ఒక్క పథకం కూడా గుర్తొస్తుందా అని జక్కంపూడి రాజా ప్రశ్నించారు. జగనన్న హయాంలో ఎన్నో పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపడితే వాటిని తట్టుకోలేక జగనన్నపై ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని ఏ రకంగా చెదరగొట్టాలనే ఉద్దేశ్యంతో చంద్రబాబు ఇష్టం వచ్చినట్లు దుష్ప్రచారం చేసారని జక్కంపూడి రాజా విమర్శించారు. రాష్ట్రం 14లక్షల కోట్ల రూపాయలు అప్పులపాలై పోయిందని,రాష్ట్రం మరో శ్రీలంక గా మారి పోతుందని,బీహార్ గా మారిందని ఇష్టం వచ్చినట్లు అబద్ధాలు ప్రచారం చేసారన్నారు. అధికారంలోకి వచ్చాక అసెంబ్లీ సాక్షిగా నాలుగున్నర లక్షల కోట్లే అప్పు అని చంద్రబాబు నోటితోనే చెప్పింది నిజం కాదా అని అయన ప్రశ్నించారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ అన్నారని అయితే బాబు షూరిటీ బాదుడు గ్యారంటీ అన్నట్లుగా మారిపోయిందని ఆయన ఎద్దేవా చేసారు.

# జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడుగా పొడుగు శ్రీను (గాడాల ) నియామకం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మంగళవారం ఉదయం విజయవాడ స్థానిక గాంధీనగర్ హోటల్ ఐలాపురంలో ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం అధ్యక్షులు డాక్టర్ యన్. మారేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర సమావేశం జరిగింది. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిదులుగా రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘము అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య, మరో రాజ్యసభ సభ్యులు బీదా మాస్టాన్ రావు విచ్చేశారు. ఈ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు గా రాజమండ్రి కీ చెందిన పొడుగు శ్రీనును నియమించారు ఆర్. కృష్ణయ్య చేతుల మీదుగా నియామక పత్రం అందించారు. అధ్యక్షులు మారేష్ మాట్లాడుతూ జిల్లాలో బీసీల అభ్యున్నతకు కృషి చేయాలనీ తెలిపారు. పొడుగు శ్రీను మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులుగా నియమించిన ఆర్ కృష్ణయ్య,మారేష్ లకు ధన్యవాదములు తెలిపారు.జిల్లా లో బీసీ ల రాజకీయ,సామజిక ఆర్ధిక అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

# డ్యూటీలోఅస్వస్థతకు గురైన ఆర్టీసీ డ్రైవర్ కు బిజెపి నాయకుల ఆధ్వర్యంలో హాస్పిటల్ కు తరలింపు



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** రాజమహేంద్రవరం నుండి సీతానగరం బస్టాండ్ కు వసున్న ఆర్టీసీ బస్ డ్రైవర్ పెనుమత్సల హరిప్రసాద్ మార్గ మధ్యలోనే అపస్మారక స్థితిలో బస్సు నడపడానికి గమనించి డ్రైవర్ సీట్ లోనే అస్వస్థతకు గురికావడంతో సమీపంలోనే ఉన్న బిజెపి పార్టీ మండల అధ్యక్షురాలు రాపాక వెంకటలక్ష్మి,బిజెపి మండల నాయకుడు మద్దాల కొండలరావు, మండల నాయకురాలు పాలదుగుల శ్రీవిద్య,కె.మంజీర మానవతా దృక్పథంతో స్పందించి మండల కేంద్రం ప్రభుత్వ హాస్పటల్ కు ఆ డ్రైవర్ ను తరలించి డాక్టర్ ఏ వి కే చైతన్యచే వైద్య సేవలు దగ్గరుండి చేయించి డ్రైవర్ కు ధైర్యం చెప్పిన సంఘటన మంగళవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. దాంతో బిజెపి నాయకుల సేవా దృక్పథంపై మండల ప్రజలు హర్షాన్ని వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే ఈ డ్రైవర్ భద్రాచలం లైను బస్సు డ్రైవర్గా విధులు నిర్వహించేవారని మంగళవారం సీతానగరం రావడం జరిగిందని పలువురు అంటున్నారు. ఒక్కసారిగా బీపీ పెరిగి, చెమటలు పట్టడంతో డ్రైవర్ అపస్మారక స్థితికి వెళ్లడం జరిగిందని ఆర్టీసీ డ్రైవర్ తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ మండల అధ్యక్షురాలు వెంకటలక్ష్మి విలేకరులకు తెలియ జేస్తూ విధి నిర్వహణలో ఆర్ టి సి డ్రైవర్లు ఎంతో ఏకాగ్రతతో వాహ నాలను నడుపుతూ నిరంతరం అప్రమత్తతతో విధులు నిర్వహించడం వల్ల ఆర్టీసీ ప్రయాణం సురక్షితమనే నమ్మకం ప్రజల్లో ఏర్పడిందని అన్నారు. ఏది ఏమైనా ఆర్టీసీ ఉన్నతాధికారులు డ్రైవర్ల యొక్క ఆరోగ్య స్థితిగతులను గమనించి వారికి తగిన రీతిగా విధి నిర్వహణను అప్ప గిస్తే ఎటువంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా ఉంటాయని ఆమె అన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపై అభిమానం గల ఆంధ్రులకు ఆహ్వానం



- రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** 2029 ఎన్నికలకు స్వచ్ఛమైన ఆంధ్రులను చట్ట సభలకు పంపే ధ్యేయంతో ఆంధ్రప్రదేశ్ లో గల 175 అసెంబ్లీ నియోజకవర్గాలకు "కన్వీనర్" లను నియమించుటకు ఆహ్వానిస్తున్నాము.గత 3 దశాబ్దలుగా ఆంధ్రప్రదేశ్ ప్రగతి, బంగారు భవిష్యత్, ఆత్మగౌరవం ,విభజన హక్కులు , ప్రత్యేక హోదా ,ఉద్యోగ,ఉపాధి అవకాశాలు,మన గ్యాస్ - క్రూడాయిల్ నిక్షేపాల సంపద కోసం అవిశ్రాంతంగా శ్రమిస్తు మన కోసం ఉద్యమస్తున్న పోరాట యోధుడు మన మేడా శ్రీనివాస్ ఆశయ సాధన ను గెలిపించుటకు ,ఆంధ్ర రాష్ట్రం పేద రాష్ట్రం కాదు సంపన్న రాష్ట్రం అని నిరూపించు కోనుటకు యువతి,యువకులు, విరుద్యోగులు ,పట్టభద్రులు, న్యాయవాదులు,జర్నలిస్ట్ లు అన్ని వర్గాల ప్రజలు ఈ మహోన్నత ఆంధ్రప్రదేశ్ ఆత్మగౌరవ పోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపు నిస్తున్నాము.ఆశక్తి గల వారు మేడా శ్రీనివాస్,(జర్నలిజం) 9248777222. సంప్రదించగలరు.

## మంద కృష్ణ మాదిగను కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన

# టిడిపి యువ నాయకుడు పెందుర్తి అభిరామ్



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** దళిత అభ్యుదయం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న నేత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ పద్మశ్రీ పురస్కారానికి ఎంపికైన సందర్భంగా టిడిపి యువ నాయకులు, ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్ (మినిస్టర్) పెందుర్తి వెంకటేష్ తనయులు పెందుర్తి అభిరామ్ ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## వడలి కుమార్ శర్మ ఆధ్వర్యంలో కొంతమూరులో

# 30నుంచి శత చండీ సహిత సూర్యారాధన



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కొంతమూరు పెట్రోలు బంకు దగ్గర పద్మాక్షి నగర్ లో నవమ వార్షిక పక్ష దీక్షా శత చండీ సహిత సూర్యారాధన జనవరి 30 గురువారం నుంచి ఫిబ్రవరి 12వ తేదీ బుధవారం వరకు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వడలి కుమార్ శర్మ తెలిపారు. ఈమేరకు ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. ప్రతిరోజూ త్రిచ, మహాసౌర, అరుణ, సూర్య నమస్కారాలు, చండీ హోమాలు, జరుగుతాయని, నిత్యం ఉదయం 11న్నర గంటలకు సూర్య తీర్థం ఇస్తామని అయన తెలిపారు. ఫిబ్రవరి 4వ తేదీ రథ సప్తమి సూర్య జయంతి సందర్భంగా స్వామి వారికి పంచామృతాభిషేకం, విశేష పుష్పలతో అర్చన ఉంటాయని కుమార్ శర్మ తెలిపారు. 8,9,10తేదీల్లో మహాలక్ష్మి ఆరాధనలో భాగంగా సకల దారిద్ర్య నివృత్తి, ఐశ్వర్య ప్రాప్తి కోసం తామరపువ్వులతో మహాలక్ష్మి హోమం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. 12వ తేదీన పూర్ణాహుతి, అన్నసమారాధన ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని భగవత్ అనుగ్రహం పొందాలని కోరారు. తాడి కోందండరాం, కాలెపు దేవిప్రకాష్, వారణాసి సత్య గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీతానగరం సచివాలయం టు వెల్ఫేర్ అసిస్టెంట్

# పవన్ గుండె పోటుతో మృతి




**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం సీతానగరం గ్రామం సచివాలయం-టూ లో వెల్ఫేర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న పవన్ గత రాత్రి గుండె నొప్పి రావడంతో మృతి చెందారు. దీనిపై ఒక్క సారిగా సచివాలయం సిబ్బంది అధికారులు ది గ్భ్రాంతి చెందారు. పవన్ ఆత్మకు శాంతి చేకూరాలని మండల ప్రజలు అధికారులు కోరుతున్నారు.

# మీనాబాద్ లో పశు వైద్య శిబిరం నిర్వహణ




**రాజవొమ్మంగి విశ్వం వాయిస్ న్యూస్** రాజవొమ్మంగి మండలం అమీనాబాద్ గ్రామంలో మంగళవారం పశు ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించారు ఈ వైద్య శిబిరంలో 78 కుటుంబాల పశువుల రైతులు తెల్లజాతి పశువులు 43,నల్లజాతి పశువులు 66,మేకలు,గొర్రెలు 467వాటికి నట్టల నివారణ మందులు ఇవ్వడం జరిగిందని 269 కోళ్లకు ఆక్సీటెట్రా సైక్లిన్ పౌడర్ సరఫరా చేయడం జరిగిందని అమీనాబాద్ సచివాలయం వెటర్నరీ సిబ్బంది తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కించు వెంకటాలక్ష్మి, సెక్రటరీ నాగేశ్వరావు, ముంగారి నాని, కూటమి నాయకులు గంగిరెడ్ల బుజ్జ,ఎ లక్ష్మణరావు పశు సంవర్థక శాఖ సహాయకులు, చప్పావీరబాబు, సుబ్బరాజు, రవికుమార్, వెంకటేష్, రమణ, చిన్నయ్య, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు

## రాజవొమ్మంగి డాక్టర్ సుష్మా కు ఉత్తమ సేవలకు
# గుర్తింపుగా ప్రశంసాపత్రం అందజేత




**రాజవొమ్మంగి విశ్వం వాయిస్ న్యూస్** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రిపబ్లిక్ డే దినోత్సవాన్ని పురస్కరించుకుని రంపచోడవరంలో సబ్ కలెక్టర్ కల్పశ్రీ, ప్రాజెక్టు ఆఫీసర్ కట్టా సింహాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి చేతులు మీదుగా రాజవొమ్మంగి పి హెచ్ సి వైద్యాధికారిని డాక్టర్ సుష్మా కు విధి నిర్వహణలో అంకితభావంతో ఉత్తమ సేవలకు గుర్తింపుగా ప్రశంసాపత్రం మెమోంటోలు అందజేసారు ఈ సందర్భంగా ఆమెకు స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి సిబ్బంది,ప్రజాప్రతినిధులు అభినందనలు తెలియజేశారు





# వెలుగు వివోఏల బకాయి వేతనాలు చెల్లించాలి

- మూడు సంవత్సరాల కాల పరిమితి సర్క్యులర్ ను రద్దు చేయాలి
- సీఐటీయూ డిమాండ్



**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** ఏపీ వెలుగు వివో ఏల యానిమేటర్స్ ఉద్యోగాల సంఘం సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు భాగంగా చింతూరు డివిజన్ పరిధిలో విఆర్ పురం. కూనవరం. చింతూరు.ఎటపాక. వివో ఎలా సమస్యలు పరిష్కరించాలని. బకాయి వేతనాలు చెల్లించాలని. ఈనెల 27. 28 తేదీలలో చింతూరు ఐటీడీఏ ముందు సిఐటియూ ఆధ్వర్యంలో సామూహిక దీక్షను సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి పోడియం లక్ష్మణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరు నెలల నుండి బకాయి వేతనాలు చెల్లించాలి. వివోఏ లా ఉపాధిని దెబ్బతీసే మూడు సంవత్సరాల కాల్ పరిమితి సర్క్యులను రద్దు చేయాలని. రాష్ట్రవ్యాప్తంగా 28 వేల మంది వివోఏలు పొదుపు సంఘం మహిళలకు దీర్ఘకాలంగా సేవలందిస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వం మూడు సంవత్సరాల పని చేసిన వివో ఏ లను తొలగించి వారి స్థానంలో కొత్తవారిని తీసుకోవాలని 2019 నవంబర్ నెలలో సర్క్యులర్ను జారీ చేశారు. నాటి నుండి నేటి వరకు కాలపరిమితి సర్క్యులను రద్దు కోసం. ఉద్యోగ భద్రత కోసం. హెచ్ ఆర్. పాలసీ అమలు. గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం. కల్పించాలి జండర్ పేరుతో తొలగింపులు ఆపాలని అన్నారు. కూటమి ప్రభుత్వం విఓఎల కాల పరిమితి సర్క్యులర్ను రద్దు చేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చారు. సర్క్యులను రద్దుచేసి వివోఎలా ఉపాధిని కాపాడాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కమిటీ సభ్యులు కారం సుబ్బారావు. పిఎన్ఎం మండల నాయకులు పట్రా రమేష్. వివో ఏ లా నాలుగు మండల నాయకులు. గొర్రె లక్ష్మ య్య. రత్తయ్య. దూలమ్మ. రత్నకుమారి. లీలావతి. దుర్గాదేవి. అనసూయ. మల్లయ్య. తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్రవాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి

మరొకరికి తీవ్రగాయాలు - కేసు నమోదు చేసిన ఎటపాక పోలీసులు



**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :**వేగంగా వస్తున్న ద్విచక్రవాహనం అదుపుతప్పటంతో ఒక యువకుడు మృతి చెందగా మరో యువకుడు తీవ్ర గాయాలపాలయ్యాడు. ఈ సంఘటన మండల కేంద్రంలోని సిఆర్పిఎఫ్ 212 బెటాలియన్ క్యాంపు సమీపంలో శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. అందిన వివరాల మేరకు ఎటపాక మండలంలోని గంగారం గ్రామానికి చెందిన మర్మం విజయ్ (31) , తన స్నేహితుడు తుర్రం సురేష్, ఇరువురు కలిసి టీఎస్ 28 జె 4176 నంబర్ గల బజాజ్ పల్సర్ ద్విచక్ర వాహనంపై బొజ్జిగుప్ప గ్రామానికి వస్తున్నారు. వీరితోపాటు మరో రెండు ద్విచక్రవాహనాలపై తమ స్నేహితులు మురళి, రాము, ముర్రం రామకృష్ణ, తుర్రం రమేష్ అనే నలుగురు ముందు వెళ్తున్న క్రమంలో వారిని కలిసే ప్రయత్నంలో వీరు తమ ద్విచక్రవాహనాన్ని వేగంగా నడపడంతో అదుపుతప్పి రోడ్డు పక్కన పడిపోయారు. ఈ ప్రమాదంలో ఇరువురు తీవ్రగాయాల పాల వగా ముందు ద్విచక్రవాహనాలపై వెళ్తున్న వీరి స్నేహితులు ప్రమా దాన్ని గమనించి హుటాహుటిన వెళ్లి బాధితులను ఆటోలో భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. అనంతరం తుర్రం సురేష్ ను భద్రాచలం కిమ్స్ ఆస్పత్రికి తరలించగా , మెరుగైన వైద్యం నిమిత్తం మర్మం విజయ్ (31)ను ఖమ్మం పట్టణంలోని ప్రశాంతి ప్రైవేట్ వైద్యశాలకు తీసుకెళ్లగా అక్కడ పరిస్థితి విషమంగా మారడంతో డాక్టర్ల సూచన మేరకు తిరిగి మరల భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తీసుకురాగా , భద్రాచలం వైద్యులు వరంగల్ ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేయడంతో వరంగల్ వెళుతున్న క్రమంలో మార్గమధ్యలో విజయ్ మృతిచెందాడు. మర్మం విజయ్ తన తల్లితో పాటు కూలీ పనులు చేసుకుంటూ జీవించే పేద కుటుంబానికి చెందినవారు. మృతుడు విజయ్ మరణంతో తన స్వగ్రామమైన గంగారంలో కుటుంబ సభ్యులు , బంధువుల రోదనలు మిన్నంటాయి. ఎటపాక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నూతన అంగన్వాడీ కేంద్రాన్ని
# ప్రారంభించిన ఐటీడీఏ పీవో



**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి జిల్లా చింతూరు మండలం సింగన్నగూడెం గ్రామంలో గల నూతన అంగన్వాడీ కేంద్రాన్ని చింతూరు ఐటీడీఏ పీవో అపూర్వభారత్ మంగళ వారం ప్రారంభించారు.పాత భవనం శిథిలావస్థకు చేరుకొని ఉన్న క్రమంలో పక్కన చిన్న పాకలో అంగన్వాడీ కేంద్రాన్ని నడిపిస్తున్న క్రమంలో గత రెండు నెలల క్రితం సందర్శించిన పీఓ పక్కన ఉపయోగంలో లేకుండా ఉన్న పాత భవనాన్ని పునరుద్ధరణ చేయాలని సంబంధిత అధికారులు కు ఆదేశాలు ఇవ్వడంతో దాన్ని అధికారులు పునరు ద్ధరించారు. ఆ కేంద్రాన్ని మంగళవారం పీఓ ప్రారంభించడం జరిగింది. ఈ అంగన్వాడీ కేంద్రము అంగన్వాడీ కేంద్ర నిర్వహించడానికి కావలసిన అన్ని సదుపాయాలతో తీర్చిదిద్దటం జరిగినది. ఈ కేంద్రము లో వంటగది,హాలు, విద్యుత్,మంచినీళ్లు,టాయిలెట్ లు,లైట్స్ ఫ్యాన్ ఇలా అన్ని సదుపా యాలతో చక్కగా తీర్చి దిద్దడం తో గ్రామస్తు లందరూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముచ్చిక నాగార్జున, తహసీల్దార్ చిరంజీవి, ఈ ఈ మురళి , ఐటీడీఏ జె ఈ తరుణ్ , సీడీపీఓ పి. విజయ గౌరీ సూపెర్వైసోర్ ప్రియాంక అంగన్వాడీ కార్యకర్తలు మరియు ఇతర అధికారులు హాజరవటం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రీస్కూల్ పిల్లలకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసి పిల్లలతో పాటు పీఓ అపూర్వ భరత్ మరియు మండలాధికారులందరూ భోజనం చేశారు.కార్యక్రమంలో అన్నప్రాసన కార్యక్రమం, కేంద్రం వద్ద చెట్లు నాటించడం జరిగింది.

## కూనవరం యూనిట్ 1 లో పోలవరం స్ట్రక్చర్ వేల్యూ రాని
# గృహాలకు త్వరలో స్ట్రక్చర్ వేల్యూ సర్వే

**కూనవరం విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతా రామరాజు జిల్లా, కూనవరం మండలంలోని కూనవరం యూనిట్ వన్ పోలవరం స్ట్రక్చర్ వేల్యూ రాని గృహాలకు త్వరలోనే స్ట్రక్చర్ వేల్యూ సర్వే నిర్వహించడానికి గృహ వివరాలు సంబంధించిన పత్రాలు కూనవరం గ్రామపంచాయతీ కార్యాల యంలో అందు బాటులో ఉంచారు. 10-01-2025 న మంజూరు చేసిన అవార్డు ఎంక్వయిరీ నోటీసులు నందు కొన్ని గృహాల స్ట్రక్చర్ వేల్యూ వివ రాలు రానందుకు 23-01-2025 న జరగవలసిన గ్రామసభను కూడా రద్దు చేసినారు.రాని గృహాలకు స్ట్రక్చర్ వేల్యూ సర్వే చేసిన తర్వాత గ్రామ సభలు నిర్వహిస్తామని తెలిపారు.

# చరిత్ర సృష్టించిన భద్రాద్రివాసి గొంగడి త్రిష

టీ20 వరల్డ్ కప్ లో తొలి సెంచరీ
53 బంతుల్లో 4 సిక్సర్లు , 12 ఫోర్లతో సెంచరీ నమోదు
హర్షం వ్యక్తం చేస్తున్న పట్టణ ప్రముఖులు , అభిమానులు



**ఎటపాక / భద్రాచలం విశ్వం వాయిస్ న్యూస్ :** భారత మహిళా క్రికెటర్ , తెలంగాణ రాష్ట్రం భద్రాచలం బిడ్డ గొంగడి త్రిష చరిత్ర సృష్టించింది. అండర్ 19 మహిళల టీ20 ప్రపంచకప్ చరిత్రలో సెంచరీ చేసిన తొలి బ్యాటర్ గా రికార్డుల్లోకెక్కింది. మలేషియా దేశం కౌలాలంపూర్ లోని బయుమాస్ ఓవల్ వేదికగా బుధవారం స్కాట్లాండ్ తో జరిగిన మ్యాచ్ లో త్రిష ఈ ఘనత సాధించింది. అండర్ 19 మహిళల టీ20 ప్రపంచకప్ లో భాగంగా తాజాగా టీమిండియా, స్కాట్ లాండ్ మహిళల జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో తెలుగుమ్మాయి గొంగడి త్రిష చరిత్ర సృష్టించింది. అండర్ 19 టీ20 ప్రపంచకప్ లో సెంచరీ నమోదు చేసిన తొలి బ్యాటర్ గా నిలిచింది. ఈ మ్యాచ్ లో మొదట టాస్ గెలిచిన భారత జట్టు బ్యాటింగ్ చేసింది. ఈ వరల్డ్ కప్ ప్రారంభం నుంచి సూపర్ ఫామ్ కనబరుస్తోన్న భారత బ్యాటర్లు తాజాగా జరిగిన మ్యాచ్ లోనూ మరోసారి రెచ్చిపోయారు. ముఖ్యంగా తెలుగమ్మాయి గొంగడి త్రిష ఈ టోర్నీలోని ప్రతి మ్యాచ్‌లోనూ అదిరే ప్రదర్శన చేస్తూ వస్తోంది. తన అద్భుతమైన ఆట తీరుతో అభిమానులను ఆకట్టుకుంటోంది. ఇప్పుడు స్కాట్ లాండ్ బౌలర్లపై కూడా విజృంభించింది. మొదటి బంతి నుంచి దూకుడుగా ఆడిన త్రిష బౌండరీలు , సిక్సర్లతో రెచ్చిపోయింది. 53 బంతుల్లో 4 సిక్సర్లు , 12 ఫోర్లతో సెంచరీ నమోదు చేసింది. ఓపెనర్ కమలిని(51) హాఫ్ సెంచరీ చేయగా, సానికా చల్కే (29బి) కూడా మంచి ఇన్నింగ్స్ ఆడింది. దీంతో ఇప్పటికే సెమీస్‌కు చేరుకున్న భారత జట్టు ఇప్పుడు సూపర్ సిక్స్‌లోని తన చివరి మ్యాచ్‌లోనూ భారీ స్కోరు నమోదు చేసింది. నిర్ణీత 20 ఓవర్లలో వికెట్ నష్టానికి 208 పరుగులు చేసింది. ఓపెనర్లు త్రిష – కమలిని కలిసి మొదటి వికెట్‌కు 147 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. అయితే అర్ధ శతకం బాదిన తర్వాత కమలిని ఔటైనప్పటికీ సానికాతో కలిసి చివరి వరకూ క్రీజ్‌లో ఉన్న త్రిష రెండో వికెట్‌కు 61 పరుగుల భాగస్వామ్యం జోడించింది. ఈ క్రమంలో అండర్ 19 ప్రపంచ కప్‌లో సెంచరీ బాదిన తొలి బ్యాటర్‌గా నిలిచింది.

# ద్విచక్రవాహనం నడిపే వ్యక్తులు హెల్మెట్ ధారణ తప్పనిసరి

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత**



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: హెల్మెట్ ధరించకపోవడం వల్ల ప్రమాదానికి గురై ప్రాణాల మీదకు తెచ్చుకునే పరిస్థితి ఏర్పడే అవకాశం ఉందని సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో ప్రతి ఒక్క ద్విచక్రవాహనం నడిపే వ్యక్తి హెల్మెట్ తప్పని సరిగా ధరించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత పిలుపు ఇచ్చారు. మంగళవారం ఉదయం జిల్లా రవాణా శాఖ కార్యాలయం, ఎఫ్ సి ఐ గోడౌన్ సమీపం, రాజమహేంద్రవరం వయా సెంట్రల్ జైలు , కంబాల చెరువు, ఆర్యాపురం, పేపర్ మిల్లు, గోదావరి బండ్, డిలక్స్ (శ్యామల) సెంటర్, బై పాస్ రోడ్, బస్ స్టాండ్, తిలక్ రోడ్, ఏ వి అప్పారావు రోడ్, జాతీయ రహదారి సర్వీస్ రోడ్, వయా లాలా చెరువు జంక్షన్ – ఆర్టీఓ కార్యాలయం వరకు చేపట్టిన బైక్ ర్యాలీ ని డిఎల్ ఎస్ ఏ కార్యదర్శి కే. ప్రకాష్ బాబు,జిల్లా రవాణా అధికారి ఎం.సురేష్ తో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి గంధం సునీత మాట్లాడుతూ, గౌరవ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ను అనుసరించి రాష్ట్ర హై కోర్టు వారు జారీ చేసిన ఆదేశాల మేరకు జిల్లాలో కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద వివిధ బ్యాంకులు, రోటరీ క్లబ్, హార్లిక్స్ ప్యాక్టరీ, తదితర సంస్థల ద్వారా సేకరించిన 550 హెల్మెట్స్ పంపిణీ చేసినట్లు తెలిపారు. జిల్లా రవాణా శాఖ అధికారుల వారి ఆధ్వర్యంలో ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి కృషి చేస్తున్న క్రమంలో బైక్ ర్యాలీ నిర్వహించడం పట్ల అధికారులను అభినందిస్తున్నట్లు తెలిపారు. బైక్ నడిపి ప్రమాదాలకు గురైన వారికి సంబంధించి కేసులను పరిష్కారం కోసం పని చేయడం వలన ప్రమాదాలు సున్నితత్వం పై తమకు అవగాహన ఉందన్నారు. ప్రమాదానికి గురైన వ్యక్తులు యుక్త వయస్సులో ఉన్న వారు ఉండడం జరుగుతోందని, తలకి దెబ్బతగిలి అచేతనంగా, మంచానికే పరిమితం అయ్యే సందర్భాలు ఉన్నాయని గంధం సునీత పేర్కొన్నారు. ముఖ్యంగా యువత ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న సమయంలో హెల్మెట్స్ లేకుండా ప్రయాణించడం చూస్తున్నట్లు తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో బైక్ పై ప్రయాణించే వారు హెల్మెట్ ధరించకుండా బైక్ నడపరాదని విజ్ఞప్తి చేశారు. ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ప్రజల్లో చైతన్యం పెరుగుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారులు,నగర ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## క్వారీ గోతుల ప్రాంతాల్లోని
# ప్రజలు సమస్యలు పరిష్కరించాలి

క్వారీప్రాంత భారతీయుడు బర్రే కొండబాబు పోరాటానికి మా సంపూర్ణ మద్దతు
రహదారి దిగ్బంధనం కార్యక్రమాన్ని విజయవంతం చేస్తాం
ప్రజాసమస్యల పరిష్కార వేదికలో కమిషనర్ కు వినతిపత్రం అందచేసిన క్వారీ ప్రాంత ప్రజలు




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** క్వారీ గోతులను పూడ్చాలని డిమాండ్ చేస్తూ క్వారీ ప్రాంత భారతీయుడు, రాజమండ్రి నగరపాలకసంస్థ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ బర్రే కొండబాబు చేస్తున్న పోరాటానికి పూర్తి మద్దతుఇస్తున్నామని సుబ్బారావు నగర్, సింహాచలనగర్ క్వారీ గోతుల ప్రాంతాల్లోని ప్రజలు ప్రకటించారు.ఈ మేరకు సోమవారం నగరపాలకసంస్థ నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కమిషనర్ కు వినతి పత్రాన్ని అందచేశారు. ఏళ్ళతరబడి బర్రే కొండ బాబు పోరాటం చేస్తున్నా సంబంధిత అధికారులు పరిష్కారానికి చర్యలు తీసుకోవడంలేదని ఆవేదన చెందారు.కొండబాబు హైకోర్టుకు వెళ్ళడంతో కోర్టు కూడా గోతుల చుట్టూ ఫెన్సింగ్ఏర్పాటు చేయాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసినా యజమానులు, అధికారులు వాటిని బేఖాతరు చేస్తున్నారని మండిపడ్డారు. 49 వ వార్డు పరిధిలోని సామాజిక కార్యకర్త వంగూరి విజయ సత్య మాట్లాడుతూ క్వారీ గోతుల్లో 150 అడుగుల లోతు నీరు చేరడంతో ప్రమా దవశాత్తు అందులోపడి చాలామంది చనిపోయారని, అయినా యజమానులు సంబంధిత అధికారుల్లో స్పందన లేకపోవడం దురదృష్టకరమని విచారం వ్యక్తంచేశారు.బర్రే కొండబాబు పోరాటానికి పూర్తి మద్దతు ఇస్తున్నామని,త్వరలో చేపట్టనున్న జాతీయ రహదారి దిగ్బంధనం కార్యక్రమానికి కూడా తమ పూర్తి మద్దతు ఉంటుందని వంగూరి విజయ సత్య చెప్పారు. సుబ్బారావు నగర్ కు చెందిన గారా నూకరత్నం మాట్లాడుతూ క్వారీలు తవ్వుకున్న యజమానులు కోట్లు గడించారని,తమకు మాత్రం గోతులవల్ల దుర్భరమైన పరిస్థితులు కల్పించారని మండిపడ్డారు. తమ నివాసానికి సమీపంలో ప్రజా మరుగుదొడ్లు ఉండేవని, తర్వాత వాటిని తొలగించారని, అయితే లెట్రిన్ ట్యాంకును తోడించక పోవడంతో అది పగిలిపోయి గొయ్యి పడిందని ఆ గోతిలో పిల్లలు పడిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ తమ ప్రాంతంలో ఏనాడూ అడుగుపెట్ట లేదన్నారు. వెంటనే సెప్టిక్ లెట్రిన్ ట్యాంకు తోడించి కన్నం పూడ్చాలని కోరారు.క్వారీ గోతుల పక్కనే తమ ఇళ్ళు ఉన్నాయని అక్కడ తుప్పల పెరిగి ఇళ్ళలోకి పాములు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే గోతులు పూడ్చాలని గారా నూకరత్నం డిమాండ్ చేశారు. ఆవాల సునీత మాట్లాడుతూ ఏళ్ళతరబడి బర్రే కొండబాబు పోరాటం చేస్తున్నా అధికారులు, యజమానుల నుంచి తగిన స్పందన లేకపోవడం సరైన విధానం కాదన్నారు.కొండబాబు పోరాటానికి తమ పూర్తి మద్దతు ఉంటుందని ప్రకటించారు. కార్యక్రమంలో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్, యాంటి కరప్షన్ జాతీయ అధ్యక్షుడు ప్రేమ్ కుమార్ వంగూరి, ఇంజేటి జేసుదాసు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో చికిత్స పొందుతున్న బాధితురాలకు
# కంబాల ఆర్థిక సహాయం



**గోకవరం, విశ్వం వాయిస్ న్యూస్:** పేదల పాలిట పెన్నిధిగా విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు నీరజనాలు అందుకుంటున్నారు. అయన వద్దకు సాయం కోసం వచ్చిన వారికి లేదనకుండా సహాయం చేసే తిరికి పంపిస్తున్నారు. అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఓ బాధితురాలకు కంబాల శ్రీనివాసరావు10,000 (పది వేలు)రూపాయలు ఆర్థిక సాయం చేశారు. గోకవరం గ్రామం అంబేద్కర్ కాలానికి చెందిన రొట్టా తులసికి శరీరమంతా ఇన్ఫెక్షన్ వచ్చింది. గోకవరం కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. ఆమె కుటుంబం నిరుపేదలు, రోజు కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కంబాల శ్రీనివాసరావు పేదలకు చేస్తున్న సాయం, సేవ కార్యక్రమాలు తెలుసుకొని ఆమె భర్త ప్రవీణ్ కుమార్, కుటుంబ సభ్యులు తంటికొండ రోడ్డులోని సీఎండీ ఆఫీస్, బీజేపీ నియోజకవర్గ కార్యాలయానికి సోమవారం రాత్రి వచ్చి పరిస్థితి వివరించి, వైద్య ఖర్చులకు సహాయం చేయాలని కోరగా తక్షణమే స్పందించిన కంబాల శ్రీనివాసరావు ఆమె ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, పదివేల రూపాయలు నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు. అన్ని విధాల సహాయ, సహకరాలు అందిస్తానని, ధై ర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా బాది తురాలు భర్త ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ అనారోగ్యంతో ఉన్న తన భార్య వైద్య ఖర్చుల కోసం సాయం చేయాలనీ కంబాల శ్రీనివా సరావుని కోరగా తమ పాలిట దేవుడు లాగా కంబాల శ్రీనివాసరావు నేనున్నానంటూ భరోసా కల్పించి, పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసారన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, కట్టా కళ్యాణ్, దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీతానగరం పి. హెచ్ సి.లో వైద్యాధికారుల ఆధ్వర్యంలో ఎల్.సి.డి.సి ప్రోగ్రాం



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పు గోదావరి జిల్లా సీతానగరం మండల కేంద్రం పి.హెచ్. సి లో డాక్టర్ చైతన్య ఆద్వర్యంలో 20 సచివాలయాలకు సంబంధించిన ఏ.ఎన్.ఎం మరియు ఆశాలకు కుష్టు వ్యాధి సర్వే గురించి మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. సీతానగరం మండలంలో ఏ.ఎన్.ఎం.లు,ఆశాలు ప్రతీ ఇంటికి వెళ్ళి అనుమానిత మచ్చలు గాని దద్దుర్లు గాని ఉంటే వాటిని గుర్తించి ప్రభుత్వ డాక్టర్ల ద్వారా రాజమ హేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి పంపించి తగిన చికిత్స చేయిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డాక్టర్లు ఎ.వి. కె చైతన్య,ఎన్.రాజు, యేసు రాణి,ఎం.పి.హెచ్.సి.ఓ వై.ఎస్.సుబ్బారాయుడు, ఎం పి. హెచ్ ఎస్. కె.సుధాకర్, హెచ్.వి జి. దైవకృప, ఏ ఎన్ ఎం లు, ఆశాలు పాల్గొన్నారు.



## బోల్డ్ యానిమల్ ప్రింట్ లుక్‌లో శోభితా ధూళిపాళ

శోభితా ధూళిపాళ ప్రతిభావంతులైన నటి మరియు ఆమె దయ మరియు ఆకర్షణకు ప్రసిద్ధి చెందింది. తాజాగా ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ ఫోటో షేర్ చేసింది. ఆమె ఫోటోలో యానిమల్ ప్రింట్ డ్రెస్ వేసుకుంది మరియు ఆమె కాన్ఫిడెంట్ లుక్ చూసి అభిమానులు ఆశ్చర్యపోయారు. ఆమె ఈ చిత్రాలలో చూడముచ్చటగా కనిపిస్తుంది మరియు తన అందమైన రూపాలతో అందరినీ ఆశ్చర్య పరిచేలా చేస్తోంది. సబ్యసాచి 25వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆమె ఈ దుస్తులను ధరించారు. ఆమె శైలి ఈవెంట్ కోసం ఖచ్చితంగా ఉంది మరియు దుస్తులు ఆమె అద్భుతమైన ఫ్యాషన్ సెన్స్ను చూపించాయి. ఆమె తన ఉపకరణాలను తక్కువగా ఉంచింది. ఆమె సాధారణ స్టైలింగ్ దుస్తులను ప్రత్యేకంగా నిలిపింది. దీంతో ఆమె స్టైల్ ఐకాన్ అని రుజువైంది. శోభితకి ఇటీవల టాలీవుడ్ స్టార్ నాగ చైతన్యతో వివాహం జరిగింది. వారి వివాహం ప్రైవేట్ మరియు అందంగా ఉంది. శోభిత చివరిసారిగా హాలీవుడ్ చిత్రం మంకీ మ్యాన్‌లో కనిపించింది. మంకీ మ్యాన్ అనేది 2024లో విడుదలైన యాక్షన్ థ్రిల్లర్ చిత్రం, దీనిని దేవ్ పటేల్ దర్శకత్వం వహించి, నిర్మించారు. అతను పాల్ అంగున వేలా మరియు జాన్ కొలీతో కలిసి స్క్రీన్‌ప్లేను రాశారు.

## 'వార్ 2' కోసం మహేష్‌బాబు.. రాజమౌళి పర్మీషన్ ఇచ్చేనా?

ఎన్టీఆర్ ప్రస్తుతం బాలీవుడ్‌లో 'వార్ 2'లో నటిస్తున్న విషయం తెల్సిందే. హృతిక్ రోషన్ హీరోగా రూపొందుతున్న వార్ 2లో ఎన్టీఆర్ నెగటివ్ షేడ్స్‌లో కనిపించబోతున్నాడనే వార్తలు వస్తున్నాయి. ఆర్ఆర్ఆర్ సినిమాతో బాలీవుడ్‌లో ఎన్టీఆర్‌కి దక్కిన స్టార్‌డం నేపథ్యంలో వార్ 2 లో ఛాన్స్ దక్కింది. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ భారీ యాక్షన్ డ్రామాలో ఎన్టీఆర్ రోల్ గురించి ఇప్పటి వరకు క్లారిటీ రాలేదు. త్వరలోనే సినిమా నుంచి ఫస్ట్‌లుక్‌ను విడుదల చేయబోతున్నట్లు సమాచారం అందుతోంది. ఈ సమయంలోనే సినిమా గురించి మరో ఆసక్తికర వార్త ఒకటి సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతూ అంచనాలు పెంచుతోంది. సినిమా ప్రారంభం సమయంలో కథను పరిచయం చేస్తూ ఒక వాయిస్ ఓవర్ రానుందట. హిందీలో వార్ 2 కోసం బాలీవుడ్ స్టార్ హీరో రణబీర్ కపూర్ వాయిస్ ఓవర్ ఇవ్వనున్నారు. అయాన్ ముఖర్జీతో రణబీర్ కపూర్‌కి ఉన్న స్నేహంతో వాయిస్ ఓవర్‌కి ఓకే చెప్పాడని తెలుస్తోంది. రనబీర్ కపూర్ హీరోగా నటించిన బ్రహ్మాస్త్ర సినిమాకు అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించాడు. అందుకే వార్ 2 హిందీ వర్షన్‌కి రణబీర్ వాయిస్ ఇవ్వడం దాదాపు కన్ఫర్మ్ అయ్యింది. ఇదే సమయంలో తెలుగులో సూపర్ స్టార్ మహేష్ బాబును ఒప్పించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఎన్టీఆర్‌తో మహేష్ బాబుకి ఉన్న స్నేహంతో ఓకే చెప్పే అవకాశాలు ఉన్నాయి. మహేష్ బాబు ప్రస్తుతం రాజమౌళి హ్యాండోవర్‌లో ఉన్నారు. మహేష్ బాబు పాస్ పోర్ట్ తీసుకుని రాజమౌళి సీజ్ చేశాడు. మహేష్ బాబు సైతం ఒక్కసారి కమిట్ అయితే నా మాట నేనే వినను అంటూ రాజమౌళికి పూర్తిగా సరెండర్ అయినట్లుగా చెప్పకనే చెప్పారు. ఇలాంటి సమయంలో వార్ 2 సినిమా కోసం మహేష్ బాబు వాయిస్ ఓవర్ ఇవ్వాలి అంటే కచ్చితంగా



రాజమౌళి నుంచి పర్మీషన్ తీసుకోవాల్సి ఉంటుంది. అందుకు రాజమౌళి ఓకే చెప్తారా అనేది చూడాలి. మహేష్ బాబు ఇటీవలే షూటింగ్‌లో జాయిన్ అయ్యారు. ఇక మీదట కనీసం ట్వీట్స్ చేసేందుకు కూడా ఖాళీ లేనంత బిజీగా రాజమౌళి సినిమాతో మహేష్‌బాబు టైం కేటాయించాల్సి ఉంటుంది. హృతిక్ రోషన్, ఎన్టీఆర్ 'వార్ 2' సినిమాకి తెలుగులో మరింత బజ్ క్రియేట్ చేయాలి అంటే మహేష్ బాబు వంటి స్టార్ వాయిస్ ఓవర్ ఇవ్వాల్సిందే అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. బ్రహ్మాస్త్ర సినిమా సమయంలో రాజమౌళి, అయాన్ ముఖర్జీ కలిసి ప్రమోషన్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆ సమయంలో ఇద్దరి మధ్య స్నేహం ఏర్పడింది. వార్ 2 షూటింగ్‌కి గ్యాప్ ఇచ్చి ఎన్టీఆర్ వచ్చే నెలలో ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రూపొందబోతున్న సినిమా షూటింగ్‌లో జాయిన్ కాబోతున్నాడు.

## యూఎస్ టాప్ 10లిస్టులో పుష్పరాజ్



పాన్ ఇండియా సినిమాగా వచ్చిన పుష్ప: ది రూల్ చిత్రం ప్రపంచవ్యాప్తంగా అద్భుత విజయాన్ని సాధిస్తోంది. అల్లు అర్జున్ పవర్ఫుల్ క్యారెక్టర్‌తో పాటు, సుకుమార్ మేకింగ్ విధానం ఒక రేంజ్‌లో క్లిక్కయ్యింది. ఇక దానికి తోడు దేవిశ్రీ ప్రసాద్ సంగీతం వంటి ముఖ్య అంశాలు ఈ సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లాయి. పుష్ప 2 చిత్రం భారతదేశంలోనే కాకుండా విదేశీ మార్కెట్లలో కూడా భారీ కలెక్షన్లను రాబడుతూ, ప్రస్తుతం నార్త్ అమెరికా బాక్సాఫీస్‌లో 15.28 మిలియన్ డాలర్ల వసూళ్లతో ఐదవ స్థానంలో నిలిచింది. ఇదే కాదు, ప్రపంచవ్యాప్తంగా 1800 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లతో పుష్ప 2 ఇప్పటికే పలు రికార్డులను తిరగరాసింది. ఈ చిత్రంలో అల్లు అర్జున్ యాక్షన్ సీన్స్ ఎలివేషన్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సినిమా విడుదలైన మొదటి వారంలోనే భారీగా వసూళ్లు సాధించగా, ప్రదర్శన కొనసాగుతున్న ప్రతి చోట ప్రేక్షకులను థియేటర్లకు రప్పించడంలో విజయం సాధిస్తోంది. నార్త్ అమెరికాలో టాప్ గ్రాసింగ్ ఇండియన్ ఫిల్మ్స్ జాబితాలో మొదటి స్థానంలో 22 మిలియన్ డాలర్ల వసూళ్లతో బాహుబలి 2 కొనసాగుతోంది. 17.49 మిలియన్ డాలర్లతో పఠాన్, 15.34 మిలియన్ డాలర్లతో ఆర్ఆర్ఆర్ ఉన్నాయి. ఇక పుష్ప 2 ఇప్పటి వరకు సాధించిన వసూళ్లతో జవాన్, ఈ జాబితాలో పుష్ప 2 స్థానాన్ని మరింత బలపరచేలా విదేశాల్లో సినిమాకు ఇంకా మంచి ఆదరణ లభిస్తోంది.

క్రీడా వాయిస్

## వరల్డ్ రికార్డ్‌పై కన్నేసిన అర్ష్‌దీప్ సింగ్ !



టీమిండియా యువ పేసర్ అర్ష్‌దీప్ సింగ్‌ను వరల్డ్ రికార్డ్ ఊరిస్తోంది. సొంతగడ్డపై ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఐదు టీ20ల సిరీస్‌లో టీమిండియా ప్రధాన పేసర్‌గా సత్తా చాటుతున్న అర్ష్‌దీప్ సింగ్.. మంగళవారం జరిగే మూడో టీ20లో రెండు వికెట్లు తీస్తే అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. అంతర్జాతీయ టీ20ల్లో భారత్ తరపున 100 వికెట్ల మైలురాయి అందుకున్న తొలి భారత బౌలర్‌గా నిలవనున్నాడు. అంతేకాకుండా అత్యంత వేగంగా ఈ ఫీట్ సాధించిన తొలి పేసర్‌గా చరిత్రకెక్కనున్నాడు. ఈ క్రమంలో అతను పాకిస్థాన్ పేసర్ హ్యారీస్ రౌఫ్ రికార్డ్‌ను అధిగమించనున్నాడు. రాజ్‌కోట్ వేదికగా జరిగే మూడో టీ20.. అర్ష్‌దీప్ సింగ్‌కు కెరీర్‌లో 62వ మ్యాచ్. ఇప్పటి వరకు అతను 62 టీ20ల్లో 98 వికెట్లు పడగొట్టాడు. గత రెండేళ్లుగా అర్ష్‌దీప్ సింగ్ నిలకడగా రాణిస్తున్నాడు. హ్యారీస్ రౌఫ్ 72 మ్యాచ్‌ల్లో 100 వికెట్ల మైలురాయి అందుకున్నాడు. టీ20 ప్రపంచకప్ 2024లో కెనడాతో జరిగిన మ్యాచ్‌లో హ్యారీస్ రౌఫ్ ఈ ఫీట్ సాధించాడు. ఈ జాబితాలో అఫ్గానిస్థాన్ స్పిన్నర్ రషీద్ ఖాన్ టాప్‌లో కొనసాగుతున్నాడు. అతను 53 మ్యాచ్‌ల్లోనే 100 వికెట్ల మైలురాయి అందుకున్నాడు.

## అలా చేస్తే హార్దిక్ పాండ్యాకే కెప్టెన్సీ

### సంజయ్ మంజ్రేకర్

స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా టీమిండియా సారథ్య బాధ్యతలు చేపట్టాలంటే ఫస్ట్ క్లాస్ క్రికెట్‌పై ఫోకస్ పెట్టాలని మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ సూచించాడు. కెప్టెన్సీకి సిద్దంగా ఉన్నానని టీమిండియా మేనేజ్‌మెంట్‌కు తెలియజేస్తేనే అతనికి జట్టు పగ్గాలు అప్పగిస్తారని అభిప్రాయపడ్డాడు. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మకు హార్దిక్ పాండ్యా డిప్యూటీగా వ్యవహరించాడు.

## ఐసీసీ అత్యుత్తమ ప్లేయర్‌గా జస్‌ప్రీత్ బుమ్రా !



టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా మరో అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. ఇప్పటికే ఐసీసీ టెస్ట్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ 2024గా ఎంపికైన బుమ్రా.. తాజాగా ఐసీసీ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ 2024 అవార్డును కూడా గెలుచుకున్నాడు. భారత్ నుంచి ఈ ఘనతను అందుకున్న ఐదో క్రికెటర్‌గా నిలిచాడు. గతేడాది జస్‌ప్రీత్ బుమ్రా అత్యుత్తమ ప్రదర్శన కనబర్చడంతో ఐసీసీ అతన్ని ఈ అవార్డుకు ఎంపిక చేసింది. దాంతో బుమ్రా.. సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీ, రాహుల్ ద్రవిడ్, రవిచంద్రన్ అశ్విన్‌ల సరసన నిలిచాడు. ట్రావిస్ హెడ్, హ్యారీ బ్రూక్, జో రూట్‌లను వెనక్కినెట్టి మరి ఐసీసీ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ 2024 అవార్డ్‌ను గెలుచుకున్నాడు.గతేడాది 13 టెస్ట్‌లు ఆడిన బుమ్రా 71 వికెట్లు పడగొట్టాడు. 8 టీ20ల్లో 15 వికెట్లు తీసాడు. అతని అద్భుత ప్రదర్శనతో టీమిండియా టీ20 ప్రపంచకప్ 2024ను కైవసం చేసుకుంది. ఈ టోర్నీలో బుమ్రా ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా ఎంపికయ్యాడు. 2004 నుంచి ఐసీసీ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డ్ ఇస్తుండగా.. ఆ ఏడాది రాహుల్ ద్రవిడ్ ఈ ఘనతను అందుకున్నాడు. 2010లో సచిన్ టెండూల్కర్, 2016లో రవిచంద్రన్ అశ్విన్, 2017, 2018లో విరాట్ కోహ్లీ, 2024లో జస్‌ప్రీత్ బుమ్రాలు ఐసీసీ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు అందుకున్నారు. ఐసీసీ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డ్ విన్నర్స్:రాహుల్ ద్రవిడ్(భారత్)-2004, జాక్వస్ కల్లీస్(సౌతాఫ్రికా), ఆండ్రూ ఫ్లింటాఫ్(ఇంగ్లండ్)-2005, రికీ పాంటింగ్(ఆస్ట్రేలియా)-2006రికీ పాంటింగ్(ఆస్ట్రేలియా)-2007, శివ్‌నారయణ్ చంద్రపాల్ (వెస్టిండీస్)-2008, మిచెల్ జాన్సన్(ఆస్ట్రేలియా)-2009, సచిన్ టెండూల్కర్(భారత్)-2010జోనాథన్ ట్రోట్(ఇంగ్లండ్)-2011, కుమార సంగక్కర (శ్రీలంక)-2012, మిచెల్ క్లార్క్(ఆస్ట్రేలియా)-2013, మిచెల్ జాన్సన్(ఆస్ట్రేలియా)-2014, స్టీవ్ స్మిత్ (ఆస్ట్రేలి యా)-2015, రవిచంద్రన్ అశ్విన్(భారత్)-2016, విరాట్ కోహ్లీ (భారత్)-2017, విరాట్ కోహ్లీ(భారత్)-2018, బెన్ స్టోక్స్(ఇంగ్లండ్)-2019, షాహిన్ షా అఫ్రిది(పాకిస్థాన్)-2021, బాబర్ ఆజామ్ (పాకిస్థాన్)-2022, ప్యాట్ కమిన్స్(ఆస్ట్రేలియా)-2023, జస్‌ప్రీత్ బుమ్రా(భారత్)-2024.

## చరిత్ర సృష్టించిన తెలుగమ్మాయి త్రిష..



అండర్ 19 మహిళల టీ20 ప్రపంచకప్ లో భాగంగా తాజాగా టీమిండియా, స్కాట్ లాండ్ మహిళల జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో తెలుగుమ్మాయి గొంగడి త్రిష చరిత్ర సృష్టించింది. అండర్ 19 టీ20 ప్రపంచకప్ లో సెంచరీ నమోదు చేసిన తొలి బ్యాటర్ గా నిలిచింది. ఈ మ్యాచులో మొదట టాస్ గెలిచిన భారత జట్టు బ్యాటింగ్ చేసింది. ఈ వరల్డ్ కప్ ప్రారంభం నుంచి సూపర్ ఫామ్ కనబరుస్తోన్న భారత బ్యాటర్లు.. తాజాగా జరిగిన మ్యాచ్ లోనూ మరోసారి రెచ్చి పోయారు. ముఖ్యంగా తెలుగమ్మాయి గొంగడి త్రిష.. ఈ టోర్నీలోని ప్రతి మ్యాచ్‌లోనూ అదిరే ప్రదర్శన చేస్తూ వస్తోంది. తన అద్భుతమైన ఆట తీరుతో అభిమానులను ఆకట్టుకుంటోంది. ఇప్పు డు స్కాట్ లాండ్ బౌలర్లపై కూడా విజృంభించింది.మొదటి బంతి నుంచి దూకుడుగా ఆయన త్రిష.. బౌండరీలు, సిక్సర్లతో రెచ్చిపోయింది. 52 బంతుల్లో నాలుగు సిక్సర్లు, 12 ఫోర్లతో సెంచరీ నమోదు చేసింది. ఓపెనర్ కమలిని(51) హాఫ్ సెంచరీ చేయగా, సానికా చల్కే (29లి) కూడా మంచి ఇన్నింగ్స్ ఆడింది. దీంతో ఇప్పటికే సెమీస్‌కు చేరుకున్న భారత జట్టు.. ఇప్పుడు సూపర్ సిక్స్‌లోని తన చివరి మ్యాచ్‌లోనూ భారీ స్కోరు నమోదు చేసింది. ఓపెనర్లు త్రిష - కమలిని కలిసి మొదటి వికెట్‌కు 147 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. అయితే అర్ధ శతకం బాదిన తర్వాత కమలిని ఔటైనప్పటికీ.. సానికాతో కలిసి చివరి వరకూ క్రీజ్‌లో ఉన్న త్రిష రెండో వికెట్‌కు 61 పరుగుల భాగస్వామ్యం జోడించింది. ఈ క్రమంలో అండర్ 19 ప్రపంచ కప్‌లో సెంచరీ బాదిన తొలి బ్యాటర్‌గా నిలిచింది.

విశ్వంవాయిస్
తెలుగుదినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు

భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైం వాయిస్
కెరీర్ వాయిస్
క్రీడా వాయిస్
హెల్త్ వాయిస్
కిడ్స్ వాయిస్
కిసాన్ వాయిస్
సక్సెస్ వాయిస్
తీర్పు వాయిస్
వనిత వాయిస్
విద్యా వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by **KHANDAVELLI SUNIL KUMAR,** H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: **KHANDAVELLI SUNIL KUMAR.** RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com